
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
గురువారం
04 డిసెంబర్ 2025
పేజీలు : 11



Follow :



## రెండో విడతలో..
# జోరుగా నామినేషన్లు

- సర్పంచ్‌కు 609..
- వార్డులకు 2063 నామినేషన్లు

**నారాయణపేట జిల్లా బ్యూరో, డిసెంబర్ 3 (జనంసాక్షి)**
నారాయణపేట జిల్లాలో రెండో విడత పంచాయితీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. మొత్తం 95 సర్పంచ్ పదవులకు నామినేషన్లు స్వీకరించగా మూడు రోజుల్లో ఏకంగా 609 నామినేషన్లు దాఖలు అయ్యాయి.అలాగే 9 వందల వార్డులకు 2 వేల 63 నామినేషన్లు దాఖలయ్యాయి. జిల్లాలో రెండో విడత పంచాయితీ ఎన్నికల ల్లో భాగంగా దామరిగిద్ద మండలంలో30 గ్రామ పంచాయతీ లకు ఎన్నికలు జరగనున్నాయి. 30 సర్పంచ్ స్థానాలకు 164 నామినేషన్లు 284 వార్డులకు 566 నామినేషన్లు దాఖలు అయ్యాయి. దన్వాడ మండలంలో 20 పంచాయితీలకు గాను సర్పంచ్ పదవికి 166 నామినేషన్లు 162 వార్డులకు 522 నామినేషన్లు దాఖలు చేశారు. అలాగే మరికల్ మండలంలో17 పంచాయితీలకు



ఎన్నికలు జరుగుతుండగా సర్పంచ్ స్థానాలకు 104 నామినేషన్లు166 వార్డులకు 412 నామినేషన్లు దాఖలు అయ్యాయి. ఇక నారాయణపేట మండలం లో 28 పంచాయితీలకు ఎన్నికలు జరుగుతుండగా సర్పంచ్ పదవికి 175 నామినేషన్లు,268వార్డులకు563 నామోషన్ లు దాఖలు అయ్యాయి.

**పేట మండలంలో అత్యధిక నామినేషన్లు**
నారాయణపేట మండలంలో అత్యధికంగా నామినేషన్లు దాఖలు అయ్యాయి. మండలంలో 12 క్లష్టర్లు ఏర్పాటు చేసి నామినేషన్లు స్వీకరించారు. అభంగాపుర్ పంచాయితీల్లో సర్పంచ్ పదవికి 10 నామినేషన్లు 10 వార్డులకు 20 నామినేషన్లు దాఖలు చేశారు. భండగొండ పంచాయితీలో సర్పంచ్ పదవికి 5మంది 10 వార్డులకు గాను26 నామినేషన్లు దాఖలు అయ్యాయి. బొమ్మన్ పాడ్ పంచాయితీలో మిగతా 8లో..



# దివ్యాంగుల సాధికారతే లక్ష్యంగా ముందుకు..

**దివ్యాంగులు ఈ సమాజానికి స్ఫూర్తి ప్రదాతలు**
**వారితో ఆత్మీయంగా మెలగాల్సిన బాధ్యత మన అందరిది**
**ప్రతి నెలా చివరి శనివారం దివ్యాంగులకు ప్రజావాణి తరహా కార్యక్రమం**
**జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

**నారాయణపేట జిల్లా బ్యూరో డిసెంబర్ 3(జనం సాక్షి):**దివ్యాంగుల సాధికారతే లక్ష్యంగా పనిచేయాలని, దివ్యాంగులు సమాజానికి స్ఫూర్తి ప్రదాతలని, వారితో ఆత్మీయంగా మెలగాల్సిన బాధ్యత సమాజంలో ప్రతీ ఒక్కరికీ ఉందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.
బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని "సామాజిక పురోగతిని ముందుకు తీసుకు వెళ్ళడానికి దివ్యాంగులను కలుపుకునే సమాజాన్ని రూపొందించడం అనే నేపథ్యం" తో జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం వద్ద గల వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రం ( స్కిల్ డెవలప్మెంట్) లో స్థానిక సంస్థల అదరపు కలెక్టర్/ జిల్లా సంక్షేమ అధికారి సంచిత్ గంగ్వార్ అధ్యక్షతన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ దివ్యాంగుల హక్కులు, అవకాశాలు, సామాజిక బాధ్యతల పై ముఖ్య సందేశాన్ని అందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలో దివ్యాంగుల సంక్షేమం అభివృద్ధికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వెనుకబడిన ఈ ప్రాంతంలో జిల్లా అడ్మినిస్ట్రేషన్ నుంచి అన్ని రంగాల మిగతా 11లో..



# తగ్గేదే లే..

**జనరల్ స్థానాల్లో భారీగా బిసి అభ్యర్థులుగా నామినేషన్లు**
**గామాల్లో రాజకీయ అధికారం కోసం పట్టు**
**చాలా చోట్ల రెడ్లు అగ్రవర్ణాల బుజ్జగింపులకు తలొగ్గని బీసీ సర్పంచి అభ్యర్థులు**
**పల్లె పల్లెల్లో మారుమోగుతున్న బీసీ నినాదమ్న**
**జనరల్ లోని మెజార్టీ స్థానాల్లో బీసీల హవా**
**ఉమెన్ కోటా లోను బీసీ మహిళల టఫ్ కాంపిటేషన్న్ బీసీల్లో వచ్చిన చైతన్యాన్ని చూసి బీసీలకు మద్దతు పలుకుతున్న ఓసి సామాజిక వర్గాలు**

**కౌడిపల్లి డిసెంబర్ 3, (జనంసాక్షి)**
రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఎన్నికల నామినేషన్ లో భాగంగా బీసీలకు రిజర్వేషన్ రావడంతో బిసి వర్గాలు మమేకమై అత్యధికంగా నామినేషన్ వేసేందుకు గతవారం పది రోజులుగా నామినేషన్ వేసేందుకు కావలసిన పత్రాలు గ్రామపంచాయతీలకు మండల కేంద్రానికి తరలి వెళ్లి పత్రాలు సిద్ధం చేసుకుని కౌడిపల్లి లో ఏర్పాటు చేసిన ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం రోజు మూడో విడత నామినేషన్‌కు సంబంధించి మొదటిరోజు బుధవారం ఉదయం 10 గంటల నుండి మొదలైన నామినేషన్లకు రిజర్వేషన్ల పరంగా పార్టీల పరంగా బలపరిచిన నాయకులు, వార్డు మెంబర్లు, ఇండిపెండెంట్ కాండేట్లు, మండల కేంద్రమైన కౌడిపల్లిలో నామినేషన్లు వేసేందుకు మిగతా 11లో..

# ముఖ్యమంత్రిలో ప్రతిపక్ష నేతల అరెస్టు



**హుస్నాబాద్ డిసెంబర్ 3 జనం సాక్షి:**
హుస్నాబాద్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా బిఆర్ఎస్ బిజెపి



ఏబీవీపీ నాయకులను బుధవారం అరెస్టు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని అన్నారు అభివృద్ధి పేరిట ప్రజలను మోసం చేస్తుందని వాపోయారు గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికలు ఉన్నందున ఓడిపోతామనే భయంతో ఈ అరెస్టులు చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అభివృద్ధి పనులకు మిగతా 11లో..

# మేనేజర్ వేధింపులు తాళలేక...

**మెదక్, డిసెంబర్ 3 (జనం సాక్షి ):**
మెదక్ పట్టణ కేంద్రంలోని విశాల్ మార్ట్ మేనేజర్ కిరణ్ వేధింపులు తాళలేక పట్టణానికి చెందిన నవాబుపేట వాస్తవ్యుడు దుర్గాప్రసాద్ (21) పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. నిత్యం పని ఒత్తిడి పెడుతూ వేధింపులకు గురైన ఉద్యోగి సార్ ఇలా చేస్తే నేను చస్తా అంటూ పెట్టిన మెసేజ్ కు మేనేజర్ ఐ డోంట్ కేర్ అంటూ రిప్లై ఇవ్వడం తో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన బుధవారం జరిగింది. మృతుడి కుటుంబీకుల, పోలీసుల కథనం మేరకు.. మెదక్ పట్టణం నవాబ్ పేటకు చెందిన దుర్గా ప్రసాద్(21) స్థానిక విశాల్ మార్ట్ లో కొంత కాలంగా పని చేస్తున్నాడు. ఇదే మార్ట్ కు మేనేజర్ గా పని చేస్తున్నా కిరణ్ ఉద్యోగి దుర్గా ప్రసాద్ ను కొంత కాలంగా పని ఒత్తిడి పెంచి వేధిస్తున్నట్లు కుటుంబీకులు తెలిపారు. పని చేయకుంటే ఉద్యోగం పోతుందన్న ఉద్దేశ్యంతో ఎంత పని భారం మోపినా దుర్గా ప్రసాద్ చేశాడు. ఈ మేనేజర్ వేధింపుల నుంచి తప్పించుకోవాలంటే



ఉద్యోగం వదలాల్సిందే అనే నిర్ణయానికి వచ్చాడు. మెదక్ లో కొత్తగా ప్రారంభిస్తున్న ఓ షో రూమ్ ఉద్యోగ ఇంట ర్వ్యూలు నిర్వహించింది. ఆ ఇంటర్వ్యూకు దుర్గా ప్రసాద్ వెళ్లిన విషయం తెలుసుకున్న మేనేజర్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. షో రూమ్ ఉద్యోగ ఇంటర్వ్యూలు నిర్వహిం చింది. ఆ ఇంటర్వ్యూకు దుర్గా ప్రసాద్ వెళ్లిన విషయం తెలుసుకున్న మేనేజర్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. విశాల్ మార్ట్ లో పని చేస్తున్న ఒక్కరిని కూడా తీసుకోవద్దని తాను చెబుతానని మేనేజర్ చెప్పినట్లు తెలిపారు.



## రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటాలి

**- మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి**

**మక్తల్, డిసెంబర్ 03 (జనంసాక్షి)**
రాష్ట్రస్థాయి ఎస్.జీ.ఎఫ్ క్రికెట్ పోటీలలో ప్రతిభ చాటి నారాయణపేట జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్, మత్స్య, క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. బుధవారం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన అండర్ 14 బాలుర క్రికెట్ జట్టు భద్రాద్రి జిల్లా కొత్తగూడెంలో జరిగే ఎస్.జీ.ఎఫ్ రాష్ట్ర స్థాయి క్రీడలకు తరలి వెళ్లారు. అంతకు ముందు అండర్ - 14 క్రికెటర్లు మక్తల్ లోని మంత్రి నివాసంలో ఆయనను కలిశారు. ఈ సందర్భంగా క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ మీకు అవసరమైన సదుపాయాలు అన్ని నేను కల్పిస్తానని రాష్ట్రస్థాయిలో మంచి ప్రదర్శన కనబరచాలని తెలిపారు. క్రికెటర్లకు ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ కార్యక్రమంలో డి వై ఎస్ ఓ వెంకటేష్ శెట్టి, క్రీడా దుస్తువుల దాత లక్ష్మీనారాయణ, టీం మేనేజర్ విష్ణువర్ధన్, కోచ్ వలియొద్దీన్ పాల్గొన్నారు.

## జాతర భక్తులకు తాగునీటి ట్యాంకర్ ఏర్పాటు



**మల్దకల్ నవంబర్ 3 (జనంసాక్షి)**
ఆదిశిలాక్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు మల్దకల్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సౌజన్యంతో మూడు వాటర్ ట్యాంకులను ఏర్పాటు చేశారు. బుధవారం మల్దకల్ ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు,ఈవో సత్య చంద్రారెడ్డి,ఆధ్వర్యంలో వాటర్ ట్యాంకులను పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా తమ బ్యాంకు ఆధ్వర్యంలో జాతర భక్తులకు తాగునీటి సౌకర్యం కల్పిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో, సిబ్బంది ఆశన్న,రఘు,వెంకటమ్మ, మాజీ సర్పంచ్ సీతారామరెడ్డి, మాజీ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి,మాజీ సర్పంచ్ నరేందర్,బాదామిరాజు, వాల్మీకి పూజారులు తదితరులు పాల్గొన్నారు.

## ఖిల్లాలో ఘనంగా జాతీయ వికలాంగుల దినోత్సవం

**ఖిల్లా ఘనపురం, డిసెంబర్ 03, (జనం సాక్షి ) :**
ఖిల్లా ఘనపురం మండల కేంద్రం వికలాంగుల మండల కార్యాలయం దగ్గర బుధవారం మండల దివ్యాంగుల అధ్యక్షుడు కె. రాజు ఆధ్వర్యంలో దివ్యంగుల దినోత్సవాన్ని కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ జెడ్పిటిసి సామ్యా నాయక్ హాజరై మాట్లాడుతూ, భగవంతుడు కొందరికి అవయవాల లోపం వల్ల కొందరిని మాటలు రాని వారిగా కొందరిని నడవలేని కొందరినీ వినలేని వారీగా పుట్టిస్తాడని సమాజం వీరిని అందరిలాగా ఆదరించి దివ్యగులను సమానంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సామజిక కార్యకర్త కమ్మరి గోపి, తప్పేట శేషయ్య, ఆకారం లింగమయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల నిర్వహణపై రిటర్నింగ్ అధికారులకు శిక్షణ

**జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**



**మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 03(జనం సాక్షి ):**
గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రతి దశలో రిటర్నింగ్ అధికారులు, ఎంపీడీవోల పాత్ర అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పేర్కొన్నారు. నామినేషన్ పత్రాల పరిశీలన, అభ్యర్థిత్వ ఉపసంహరణ, తుది పోటీ అభ్యర్థుల జాబితా సిద్ధం చేసే విధానాలపై బుధవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి వెబెక్స్ కాన్ఫరెన్స్ శిక్షణా కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు. శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ పత్రాలను పరిశీలించే సందర్భంలో సరియైన, చట్టబద్ధమైన కారణాలు లేకుండా నామినేషన్ పత్రాలను తిరస్కరించరాదని, సరైన కారణం ఉన్నప్పుడే తిరస్కరణ చేపట్టవలసిందని స్పష్టం చేశారు. అభ్యర్థిత్వ ఉపసంహరణ విషయంలో, పోటీ చేస్తున్న అభ్యర్థులు స్వయంగా లేదా వారి రాతపూర్వక అధికారం పొందిన ప్రతినిధుల ద్వారా సమర్పించిన ఉపసంహరణ నోటీసులనే పరిగణనలోకి తీసుకోవాలని తెలిపారు. ఉపసంహరణకు ఏడవ రోజు సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే గడువు ఉంటుందని, ఉపసంహరణ చేసిన తర్వాత తిరిగి ఉపసంహరణ రద్దు చేసుకునే అవకాశమే లేదని స్పష్టం చేశారు. ఉపసంహరణ ప్రక్రియ ముగిసిన తర్వాత, పోటీ చేయు అభ్యర్థుల తుది జాబితాను నమూనా పత్రం-9 ప్రకారం రూపొందించవలసి ఉంటుందని సూచించారు. పోటీ చేసే అభ్యర్థుల పేర్లను తెలుగు వర్ణమాల క్రమంలో నమోదు చేయడం తప్పనిసరిగా పాటించాల్సిన నిబంధన అని, అందుకోసం రిటర్నింగ్ అధికారుల పుస్తకంలోని సూచనలను పూర్తిగా చదివి అర్థం చేసుకోవాలని సూచించారు. ఎన్నికలు పూర్తిగా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అందరూ కట్టుబడి పనిచేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు శివేంద్ర ప్రతాప్, మధుసూదన్ నాయక్, జిల్లా పరిషత్ సీఈఓ వెంకట్ రెడ్డి, ఆర్డీఓ నవీన్,ట్రైనీ డి.పి.ఓ నిఖిత, మాస్టర్ ట్రైనర్ బాలు యాదవ్ పాల్గొన్నారు.

## క్లస్టర్లను తనిఖీ చేసి జిల్లా కలెక్టర్



**శ్రీరంగాపూర్ డిసెంబర్ 3 జనం సాక్షి.**
గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా నామినేషన్ వేయడానికి వచ్చిన అభ్యర్థులు కావలసిన ధ్రువపత్రాలు అన్ని ఇచ్చారో లేదో సక్రమంగా చూసుకోవాలని రిటర్నింగ్ అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. బుధవారం ఉదయం మూడో దశ గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా పెబ్బేరు, శ్రీరంగాపూర్, వీపన గండ్ల, చిన్నంబావి, పాన్గల్ మండలాల్లో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం అయింది. ఈ నేపథ్యంలో కలెక్టర్ శ్రీరంగాపురం మండలం కంబాలపురం గ్రామపంచాయతీ కార్యాలయం, శ్రీరంగాపురం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను సందర్శించారూ. కలెక్టర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా నామినేషన్ వేయడానికి వచ్చిన అభ్యర్థులు కావలసిన ధ్రువపత్రాలు అన్ని ఇచ్చారో లేదో సక్రమంగా చూసుకోవాలని రిటర్నింగ్ అధికారులకు సూచించారు. సర్పంచ్ గాని, వార్డు మెంబర్ గానీ పోటీ చేయు అభ్యర్థికి ప్రతిపాదించే వ్యక్తి ఏ కులం వారైనా అయ్యుండొచ్చని అందులో సందేహం అవసరం లేదని సూచించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించి జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. నామినేషన్ స్వీకరణ కేంద్రాల్లో ఓటర్ జాబితాను ప్రదర్శించాలని సూచించారు. అన్ని నామినేషన్ స్వీకరణ కేంద్రాల్లో ఫారం 1 ప్రచురణ చేశారా లేదా అని కలెక్టర్ తనిఖీ చేశారు. ప్రతిరోజు నామినేషన్లను స్వీకరించిన అనంతరం సాయంత్రం టీ పోల్ యాప్ లో అప్డేట్ చేయాలని సూచించారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థితో పాటు ఒక ప్రపోజర్, మరొకరు లేదా ఇద్దరు మాత్రమే రిటర్నింగ్ అధికారి గదిలోకి అనుమతించాలని సూచించారు.
ఆయా మండలాలు తహసిల్దార్లు తాసిల్దార్ రాజు ఎంపీడీవో రవి నారాయణ, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ హిమబిందు,ఎంపీ ఓ రాజు ,పంచాయతి కార్యదర్శి సహదేవుడు,తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## తెలంగాణ మలిదశ తొలి అమరవీరుడు శ్రీకాంత్ చారి



**- విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శ్రీకాంతాచారికి ఘన నివాళులు**

**నాగర్ కర్నూల్, డిసెంబర్ 3 (జనంసాక్షి):**
తెలంగాణ మలిదశ తొలి అమరవీరుడు శ్రీకాంతా చారి అని, తెలంగాణ నవ నిర్మాణ ంలో అమరవీరుల త్యాగాలను స్మరించుకో వాల్సిన అవసరం ఎంతైనా ఉందని నాగర్ కర్నూల్ పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు అన్నారు. బుధవారం తెలంగాణ మలిదశ ఉద్యమం తొలి అమరవీరుడు శ్రీకాంతాచారి 16వ వర్ధంతిని పురస్కరించు కొని అంబేద్కర్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా శ్రీకాంతాచారి చూపిన చొరవ ఉద్యమ స్ఫూర్తి పలువురికి స్ఫూర్తిదాయకమన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో జరుగుతున్న అడ్డంకులను ఉద్యమకారుడిగా గుర్తించిన శ్రీకాంత్ ఆచారి ఉద్యమంలో చురుకుగా పాల్గొని తెలంగాణ రాష్ట్ర సాధనకు బలిదానం చేసి అమరుడు అయ్యారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో శ్రీకాంతాచారి చిరస్థాయిగా నిలిచిపోతాడు అన్నారు. రాష్ట్ర సాధనలో శ్రీకాంత్ చారి త్యాగం తెలంగాణ పోరాటానికి దిశా నిర్దేశంగా మారి ఎందరో ఉద్యమకారులను ముందుకు తీసుకు వెళ్లే విధంగా వాటర్ పడిందన్నారు. శ్రీకాంతాచారిని పూర్తిగా తీసుకొని యువత ఉద్యమంలో భాగస్వా ములు కావడం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగిందని వారన్నారు. నాగర్ కర్నూల్ పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు, జెపి చారి, పాండు చారి, మన్యం చారి, ప్రతాప్ చారి, అరవింద్ చారి, కేశవా చారి, ప్రసాద్ చారి, సుగుణా చారి, వీర సత్యం చారి, కపిలవాయి శ్రీను, గోపి చారి, వేణు చారి, నరేందర్ చారి, రాజు చారి, విష్ణు చారి తదితరులు పాల్గొన్నారు.

## 10న నాగర్ కర్నూలు లో ఉచిత కంటి చికిత్స శిబిరం



**నాగర్ కర్నూల్, డిసెంబర్ 3 (జనంసాక్షి):**
జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీ, రామకృష్ణ టాకీస్ రోడ్డులో గల శోభ ఆప్టికల్ లో ఈ నెల 10న బుధవారం నాడు ఉదయం 9గంటలకు ఉచిత కంటి చికిత్స శిబిరం నిర్వహిస్తున్నట్లు రిటైర్డ్ ఆప్తాలమిక్ ఆఫీసర్ బి.శివారెడ్డి తెలిపారు. ఈ శిబిరంలో రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి, క్యాటరాక్ట్ పోరగల వారినీ ప్రత్యేక అంబులెన్స్ ద్వారా లయన్ రాంరెడ్డి కంటి ఆసుపత్రి, ఎనుగొండ, మహబూబ్ నగర్ కి పంపించి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించనునట్లు తెలిపారు. రోగులకు ప్రభుత్వ ఆస్పత్రిలో ఉచితంగా రక్తపరీక్షలు, సాధారణ పరీక్షలు, ప్రతిరోజు నిర్వహిస్తారని తెలిపారు. శిబిరానికి వచ్చే ముందు ఆధార్ కార్డు, ఓటర్ కార్డ్, లేదా రేషన్ కార్డ్ జిరాక్స్ కాపీని వెంట తెచ్చుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కు 9440454284, 8106333324 నెంబర్ లలో సంప్రదించాలని కోరారు.

# అంతర్జాతీయ సదస్సులలో విశిష్ట వక్తగా గీతం అధ్యాపకురాలు




పటాన్చేరు డిసెంబర్3(జనం సాక్షి)

హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, సీఎస్ఈ విభాగం ప్రొఫెసర్ ప్రీతి అంబరీష్ పర్వేకర్ పలు జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో విశిష్ట వక్తగా పాల్గొని, తన నైపుణ్యాలను ఇతరుల తో పంచుకుంటున్నట్టు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. భువనేశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల ఈనెల 1-2 తేదీలలో డేటా ఇంజనీరింగ్, కమ్యూనికేషన్ టెక్నాలజీపై నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో ఆమె విశిష్ట వక్తగా పాల్గొన్నట్టు తెలిపారు. అందులో ఆమె ఐవోటీ, సెన్సార్ టెక్నాలజీలపై అంతర్దృష్టితో కూడిన ప్రసంగం చేయడమే గాక, అత్యాధునిక దృక్పథాలు, వాస్తవ ప్రపంచ వినియోగాలను పరిచయం చేసినట్టు పేర్కొన్నారు. ఇది ఆయా ప్రతినిధుల ప్రశంసలను అందుకోవడమే గాక, విశిష్ట అతిథులు కేఐఐటీ రీసెర్చ్ డీన్ ప్రొఫెసర్ గణపతి పాండా, బీసీయూటీ ఉప కులపతి ప్రొఫెసర్ ఎ.రత్, ఎస్ఓఏ విశ్వవిద్యాలయ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ పి.కె.పాత్ర, ఐఎంఐటీ ప్రిన్సిపల్ సైంటిస్ట్ దేబీప్రసాద్ దాస్ వంటి ప్రముఖులు ఆమెను సత్కరించినట్టు తెలియజేశారు. దీనికి ముందు, ఇండోర్ లోని శ్రీ వైష్ణవి విద్యాపీఠ్ విశ్వవిద్యాలయ సహకారంతో భారతీయ విశ్వవిద్యాలయాల సంఘం (ఏఐయూ)లోని విద్యా, పరిపాలనాభివృద్ధి కేంద్రం (ఏఏడీసీ) నిర్వహించిన అధ్యాపక వికాస కార్యక్రమం (ఎఫ్ డీపీ)లో కూడా ప్రొఫెసర్ పర్వేకర్ విశిష్ట వక్తగా పాల్గొన్నట్టు తెలిపారు. పరిశోధనను సాధికారపరచడం: ప్రభావవంతమైన పరిశోధన అభివృద్ధికి సాధనాలు, సాంకేతికలు అనే




ఇతివృత్తంతో ఈ ఎఫ్ డీపీ సాగిందన్నారు. పరిశోధన నీతి, కాపీరైట్ సాధనాలు, ఉత్తమ పద్ధతులపై ప్రభావవంతమైన సెషన్ ను పర్వేకర్ నిర్వహించి, విద్యా పరిశోధనలో సమగ్రత, నాణ్యత ప్రాముఖ్యతను వివరించినట్టు తెలియజేశారు. విశ్వవిద్యాలయం తరఫున పలు వేదికలలో ప్రొఫెసర్ పర్వేకర్ ప్రాతినిధ్యం వహిస్తున్నందుకు పలువురు గీతం ఉన్నతాధికారులు హర్షం వెలిబుచ్చారు.

# తక్షణమే ప్రభుత్వం మేల్కొనాలి

**జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి**

**జర్నలిస్టుల మహా ధర్నా విజయవంతం**




సంగారెడ్డి టౌన్ డిసెంబర్ 3 (జనం సాక్షి)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరవాలని, జర్నలిస్టుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని టి యు డబ్ల్యూ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి డిమాండ్ చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ, ప్రధాన కార్యదర్శి రామ్ నారాయణ ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాదులో జరిగిన మహాధర్నా విజయవంతం అయిందని ఆయన పేర్కొన్నారు రాష్ట్రం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున జర్నలిస్టులు తరలివచ్చారని తెలిపారు ముఖ్యంగా సంగారెడ్డి జిల్లాలోని ప్రతి మండలం నుంచి ప్రతి పట్టణం నుంచి జర్నలిస్టులంతా తరలివచ్చి ధర్నాలో పాల్గొన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు అయ్యిందని అయినప్పటికీ కొత్త కొటేషన్ కార్డులు ఇవ్వడం లేదని, ఇళ్ల స్థలాల సమస్య పరిష్కరించడం లేదని హెల్త్ కార్డులను పట్టించుకోవడంలేదని పేర్కొన్నారు దీనికి తోడు జర్నలిస్టులకు సంబంధించిన కమిటీలను వేయకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు హైదరాబాదులో జరిగిన ధర్నాలో ప్రతి ఒక్కరూ ఇదే విషయాన్ని డిమాండ్ చేశారని తెలిపారు బుధవారంతో సరిగ్గా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రెండేళ్లు పూర్తయ్యాయని, ఈ సందర్భంగా జర్నలిస్టులను విస్మరించడం తగదన్నారు గొంతెమ్మ కోరికలను జర్నలిస్టులు కోరడం లేదని గతంలో అమలు చేసిన వాటినే సంపూర్ణ స్థాయిలో అమలు చేయాలని అడగడం తప్పా? అని ప్రశ్నించారు. జర్నలిస్టుల్లో అనేకమంది పేద మధ్యతరగతి వర్గాల వారు ఉన్నారని వారంతా ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఇబ్బందులు పడుతున్న సంగతిని గుర్తించాలన్నారు ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరవాలని మహా ధర్నా ద్వారా ఆయన మేల్కొనాలని చెప్పారు. తక్షణమే హెల్త్ కార్డులను మంజూరు చేయాలని కొత్త అక్రిడేషన్ కార్డులను ఇవ్వాలని ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సంగారెడ్డి జిల్లా నుంచి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఏ కే ఫైసల్, జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్, ఎలక్ట్రానిక్ మీడియా విభాగం జిల్లా అధ్యక్షుడు అనిల్ ,ప్రధాన కార్యదర్శి ఆసిఫ్, ఇతర ముఖ్య నేతలు సిద్దన్న పాటిల్, హాజీ, మినాజ్, అన్వర్, శ్రీనాథ్ ,బాసిత్, వెంకటరెడ్డి వెంకటేష్, యాదగిరి, మల్లేశం అంజయ్య, తదితరులు ధర్నాలో పాల్గొన్నారు.




# తెలంగాణ ఇస్తేనే.. నీకొక పొలిటికల్ పర్సనాలిటీ వచ్చింది కేటీఆర్

**- టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**

సంగారెడ్డి టౌన్ డిసెంబర్ 03 (జనం సాక్షి)

రాహుల్ గాంధీ తెలంగాణ ఇస్తేనే.. కేటీఆర్ కు , పొలిటికల్ పర్సనాలిటీ వచ్చింది అని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం విభజన కాంగ్రెస్ పార్టీకి నష్టం జరుగుతుందని నేను అధిష్టానానికి చెప్పిన అధిష్టానం నిర్ణయం ప్రకారం తెలంగాణ ఇవ్వాలని డిసైడ్ అయ్యి అమ్మని రాహుల్ గాంధీ చెప్పారని అన్నారు.. తెలంగాణ ప్రజల చిరకాల కోరిక నెరవేర్చాలని రాహుల్ గాంధీ చెప్పారు రాజకీయంగా కాంగ్రెస్ పార్టీకి నష్టం జరిగినా.. తెలంగాణ ఇస్తున్నాం తెలంగాణ ను రాజకీయ కోణంలో చూడటం లేదన్నారు రాహుల్ గాంధీ అది.. రాహుల్ గాంధీకి ఉన్న విజన్ తో కూడుకున్న. నాయకుడు అంటే రాహుల్ గాంధీ ,పద్నాలుగేండ్ల కిత్రం తెలంగాణ రాష్ట్రం ఇచ్చి తెలంగాణ యువకులు..ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన రాహుల్ గాంధీ.. విజన్ లేదని విమర్శిస్తవా. నీకంటూ రాజకీయ విలువలు ఉన్నాయా. ఆయన విమర్శించారుకేటీఆర్ కొంత పద్ధతి లో ఉంటాడు అనుకున్నా... కానీ నోటికి ఏది వస్తె అదే మాట్లాడతావు అని ఇవాళ కనపడింది. నేను చట్టసభలకు వచ్చాను అంటే కేసీఆర్ వల్లనే నాకు రాజకీయ విలువలు ఉన్నాయి కాబట్టే గాంధీ భవన్ వేదికగా నేను ఈ విషయం చెప్తున్న నీకు రాజకీయ విలువలు ఉంటే..తెలంగాణ ఇచ్చిన రాహుల్ గాంధీ గురించి తప్పుగా మాట్లాడకు రాహుల్ గాంధీ గురించి కేటీఆర్ నువ్వు మాట్లాడటం ఆపకపోతే.. నేను కేసీఆర్ గురించి మాట్లాడతా కెసిఆర్ గురించి అనేక విషయాలు బయట మాట్లాడాల్సి వస్తది రాహుల్ గాంధీ నీ విమర్శించే పర్సనాలిటీ కేటీఆర్ ది కాదు కేటీఆర్..నువ్వు మాజీ సీఎం కేసీఆర్ కొడుకువి రాజకీయ పోరాటంలో మీరు బెనిఫిట్ పొందారు కానీ...త్యాగాలు చేసిన కుటుంబం కాదు రాహుల్ గాంధీ కుటుంబం .. ఆస్తులు...ప్రాణ త్యాగాలు చేసింది మీకు..రాహుల్ గాంధీ కుటుంబానికి ఉన్న తేడా తెలుసుకో రాహుల్ గాంధీని ప్రశ్నించే నైతిక హక్కు కేటీఆర్ కి లేదు అన్నారు.



# బిజెపిలో చేరిన మాజీ ఎంపిటిసి

వెల్దుర్తి డిసెంబర్ 2 జనం సాక్షి

కిష్టయ్య యాదవ్ చేరికతో బిజెపికి పెరిగిన బలం వెల్దుర్తి మాజీ ఉప సర్పంచ్ మాజీ ఎంపిటిసి కిష్టయ్య యాదవ్ బుధవారం బిజెపి చేరారు. బుధవారం బిజెపి జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో కిష్టయ్య యాదవ్ ఆయన తనయుడు శివ యాదవ్ అనుచరులు బిజెపిలో చేరగా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగేజరగనున్న పంచాయతీ ఎన్నికలలో శరీర గ్రామ పంచాయతీ బిజెపి అభ్యర్థిగా బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. కిష్టయ్యయాదవ్ చేరికతో బిజెపికి గ్రామంలో బలం పెరిగిందని పార్టీ వర్గాలు తెలిపాయి కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దాసు నాయకులు కర్రి వెంకటేశం శేఖర్ గౌడ్ నవీన్ నరసింహులు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో వెల్దుర్తి సర్వేర్

వెల్దుర్తి డిసెంబర్ 2 జనం సాక్షి



ఒక రైతు తన 50 గుంటల పొలాన్ని డిజిటల్ సర్వే చేయాలని గత కొన్ని రోజులుగా వెల్దుర్తి సర్వేర్ శ్రీనివాసులు పలుమార్లు కోరగా 20 వేల రూపాయల లంచం ఇస్తేనే సర్వే చేస్తానని డిమాండ్ చేశాడు. బుధవారం రోజున రైతు ఏసీబీని ఆశ్రయించగా వెల్దుర్తిలోని ఓ పెట్రోల్ బంక్ దగ్గర ట్రైని సర్వేర్ గౌరీ శరత్ గౌడ్‌తో పటు సర్వే శ్రీనివాసన్ సర్వే రెడ్ హ్యాండెడ్గా పట్టుకోవడం జరిగింది. 20 వేల రూపాయల నగదు ట్రేని సర్వేర్ దగ్గరనుండి మెదక్ ఏసీబీ డిఎస్పి సుదర్శన్ వారి బృందం వారి దగ్గర నుండి నగదును స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగులు అక్రమాలకు పాల్పడితే తమరికి సంప్రదించాలని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఉద్యోగుల్లో మార్పు రావాలని పలువురు కోరుకుంటున్నారు.

# వార్డులో సీసీ రోడ్డు, డ్రైనేజ్ నిర్మాణ పనులు

సదాశివపేట డిసెంబర్ 3(జనం సాక్షి)

సదాశివపేట పట్టణ 23వ వార్డులో టి.యు.ఎఫ్.ఐ.డి.సి నిధులు 40 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజ్ అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని వార్డ్ తాజా మాజీ కౌన్సిలర్ ఇంద్రమోహన్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులో నెలకొన్న ప్రధాన సమస్యల పరిష్కారానికి నిధులు ఉపయోగించడం జరిగిందని, స్థానిక అవసరాలను గుర్తించి వెంటనే నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్ లకు 23వ వార్డు ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ విద్యాసాగర్ రెడ్డి, నాయకులు అర్జున్ గౌడ్, కాలనీవాసులు పాల్గొన్నారు.





## సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**సదాశివపేట డిసెంబర్ 3(జనం సాక్షి)**

హిందూ దేవుళ్ళపై అనుచిత వాక్యాలు చేసినందుకు నిరసనగా బిజెపి ఆధ్వర్యంలో బుధవారం సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ స్వార్ధ రాజకీయాల కోసం మతాల మధ్య చిచ్చు పెడుతూ, హిందువులను ఉద్దేశించి హిందూ దేవుళ్ళపై అనుచిత వాక్యాలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల మాణిక్ రావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తోట చంద్రశేఖర్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పురాన్ సింగ్, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీశైలం యాదవ్, పట్టణ బిజెపి ఉపాధ్యక్షుడు కూచని సతీష్ కుమార్,పట్టణ మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు శివలింగం, కార్యదర్శి భవాని ప్రసాద్, నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## నామినేషన్ల స్క్రూటినీ పరిశీలించిన కలెక్టర్



**మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 03(జనం సాక్షి ):**

ండోవ దశ నామినేషన్ల స్క్రూటిని బుధవారం కోయిలకొండ మండలంలో కోయిలకొండ క్లస్టర్-5 నందు కోయిలకొండ, ఆచార్య పూర్, ఇబ్రహీం నగర్, వీరంపల్లి, సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు అభ్యర్థుల నామినేషన్ల స్క్రూటిని కలెక్టర్ విజయేందిర బోయి పరిశీలించారు. రిటర్నింగ్ అధికారులను స్క్రూటిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. తర్వాత నామినేషన్ల స్క్రూటిని ఆన్లైన్ పద్ధతిలో చేసే విధానాన్ని పరిశీలించారు అప్లోడింగ్ ఎలా చేస్తారు? ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎం.పి.డి.ఓ కార్యాలయంలో పోలింగ్ సామాగ్రిని పరిశీలించి అధికారులతో పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ ఎలా జరుపుతారు అని ఎక్కడ జరుపుతారని అడిగింది పోలింగ్ డిస్ట్రిబ్యూషన్‌కు పక్కాగా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. తర్వాత పోస్టల్ బ్యాలెట్ గురించి ఆరా తీశారు. ఎన్నికల విధులలో ఉన్న సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేలా చూడాలని తెలిపారు.

## ప్రపంచ వికలాంగుల దినోత్సవ వేడుకలు

**డిసెంబర్ 03:( జనం సాక్షి):** ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కోహెడ మండల విద్యాధికారి కార్యాలయంలో మండలంలో ఉన్నటువంటి అన్ని గ్రామాల ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. విద్యార్థులకు డ్రాయింగ్, రన్నింగ్ వంటి క్రీడలను నిర్వహించారు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులకు కూడా ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఆర్.పద్మయ్య కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు మిగతా విద్యార్థులతో చదువులో, ఆటలలో పోటీ పడాలని ఆత్మన్యూనత భావానికి గురికాకూడదని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ ఆకుల రమేశ్, ఐఇఆర్పి సుమలత, ఉపాధ్యాయులు, ఎంఆర్సి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# మీ భద్రత మా బాధ్యత అండగా ఉంటాం

### జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు.



**గద్వాల నడిగడ్డ,డిసెంబర్ 3 (జనం సాక్షి)**

మొదటి విడత నామినేషన్ ఉపసంహరణ నుంచి మూడో విడత నామినేషన్ ప్రారంభం వరకు కట్టుదిద్దమైన పర్యవేక్షణ ఉంటుందని గద్వాల జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు అన్నారు. ప్రస్తుతం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా మొదటి విడత నామినేషన్ ఉపసంహరణ ప్రక్రియ, మూడో విడత నామినేషన్ ప్రారంభ ప్రక్రియ ఒకేరోజు జరుగుతున్న జిల్లా ఎస్పీ టీ శ్రీనివాసరావు జిల్లా ప్రజలను, అభ్యర్థులను ఉద్దేశించి మాట్లాడుతూ శాంతియుతంగా, నమ్మకంగా,చట్టపరంగా ఎన్ని కలలో పాల్గొనాల్సిందిగా కోరారు. ఈ ప్రక్రియలో మీ భద్రత కు మాదే బాధ్యత ఎక్కడైనా ఎవరైనా ఒత్తిడికి గురి చేస్తే ఫిర్యాదు చేయండి అండగా ఉంటాము అని తెలిపారు. ఇటిక్యాల, ఎర్రవల్లి, అలంపూర్, మానవపాడు,ఉండవెల్లి గ్రామాల్లో మూడో విడత నామినేషన్ ప్రక్రియ ప్రారంభం కావడంతో ఎన్నికల వాతావరణం మరింత చురుకుగా మారింది. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఎర్రవల్లి పోలింగ్ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, అక్కడి ఏర్పాట్లను పర్యవేక్షించారు. నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా, ఉద్రిక్తతలేమీ లేకుండా కొనసాగాలని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికలు ప్రజాస్వామ్య పండుగ అని,అభ్యర్థులు భయం లేకుండా ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా తమ హక్కులను వినియోగించుకోవడం పోలీసుల ప్రధాన బాధ్యత అని ఎస్పీ తెలిపారు. ముఖ్యంగా మొదటి విడత నామినేషన్‌ల ఉపసంహరణకు బుధవారం చివరి తేదీ కావడంతో,ఎవరి మీదా ఒత్తిడి లేదా బలవంతం చేయరాదని పోలీసులు హెచ్చరించారు. ఎవరు అభ్యర్థులను బెదిరించడం, ఆపడం, ఒత్తిడి చేయడం వంటి చర్యలు చట్టపరంగా తీవ్రమైన నేరమని స్పష్టంగా చెప్పారు. అభ్యర్థులు లేదా వారి కుటుంబ సభ్యులపై ఎవరైనా ఒత్తిడి చేస్తే, బెదిరిస్తే లేదా ఉపసంహరణకు బలవంతం చేస్తే వారు తక్షణం సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చు, వెంటనే చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

# సంఘటన్ సృజన్ అభియాన్‌తో డీసీసీల ఎంపిక

- ఈనెల 5న డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ బాధ్యతల స్వీకరణ
- టిపిసిసి అధికార ప్రతినిధి జహీర్ అక్తర్



**మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 03(జనం సాక్షి ):**

ఏఐసీసీ ఆధ్వర్యంలో సంఘటన్ సృజన్ అభియాన్ ద్వారా దేశవ్యాప్తంగా డీసీసీ అధ్యక్షుల నియామకం చేపట్టినట్లు టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అఖ్తర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో 30 ఏళ్ల నుంచి క్రమశిక్షణ, నిబద్ధతగా ఉన్న బీసీ నాయకుడు సంజీవ్ ముదిరాజ్ ను డీసీసీ అధ్యక్షుడిగా నియమించినట్లు తెలిపారు. రాష్ట్రంలో 14 మంది బీసీలను డీసీసీ అధ్యక్షులుగా నియామకం చేసినట్లు తెలిపారు. ఈనెల 5వ తేదీన నూతన డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ పదవీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఉదయం 10 గంటలకు ఆయన నుంచి ఇంటి భారీ ఎత్తున ర్యాలీ పార్టీ కార్యాలయం వరకు ఉంటుందని, అనంతరం 11 గంటలకు పదవీ బాధ్యతలు స్వీకరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి, ఉమ్మడి జిల్లాకు చెందిన మంత్రులు జూపల్లి కృష్ణారావు. వాకిటి శ్రీహరితోపాటు ఎమ్మెల్యేలు, పీసీసీ మాజీ అధ్యక్షులు వి.హనుమంతురావు, ఇతర సీనియర్ నాయకులు పాల్గొంటారని తెలిపారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్ పర్సన్ బెక్కరి అనిత మాట్లాడుతూ సంజీవ్ ముదిరాజ్ పదవీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో మూడు నియోజకవర్గాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీకి నిబద్ధత ఉందన్నారు. సంజీవ్ ముదిరాజ్ ను డీసీసీ అధ్యక్షుడిగా నియమించడం సంతోషంగా ఉందన్నారు. ఆయన నేతృత్వంలో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందన్న నమ్మకం ఉందన్నారు. సమావేశంలో సీనియర్ నాయకులు చంద్రకుమార్ గౌడ్. డిసిసి మీడియా సెల్ కన్వీనర్ సిజే బెనహర్, నాయకులు శేఖర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత ఎన్నికల కోసం పోలీసుల పర్యవేక్షణ

### ఎస్పీ డి.జానకి సూచనలు



**మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 03(జనం సాక్షి ):**

మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక గ్రామాలైన బాలానగర్ గ్రామం, పెద్ద రేవల్లి గ్రామాలను ఈరోజు జిల్లా ఎస్పీ డి. జానకి, సందర్శించారు. ఈ సందర్భంలో సంబంధిత సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున గౌడ్, సబ్ ఇన్స్పెక్టర్ లెనిన్ పాల్గొన్నారు. ఎస్పీ నామినేషన్ కేంద్రాలు, పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తూ ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. గ్రామాల్లో శాంతి భద్రతల పరిస్థితులు, ఎన్నికల ఏర్పాట్లు మరియు స్థానికుల భద్రతపై ప్రత్యేక సూచనలు ఇచ్చారు. జిల్లా పోలీసులు ప్రజలకు హామీ ఇస్తూ"ఎలాంటి భయభ్రాంతులకు గురికాకుండా ప్రతి ఓటరు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోగలుగునట్లు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయబడింది" అని ఎస్పీ తెలిపారు.అలాగే ఎన్నికల సందర్భంగా అధికారులు, అభ్యర్థులు మరియు ప్రజలు తప్పనిసరిగా పాటించాల్సిన

**నియమాలు సూచించారు:** ఎన్నికల ప్రాంతాల్లో ర్యాలీలు, ధర్నాలు, ప్రవర్తనా నియమావళికి విరుద్ధమైన చర్యలు పూర్తిగా నిషేధం.ఓటర్లపై ఒత్తిడి, డబ్బు లేదా బహుమతుల ద్వారా ప్రభావితం చేయడం చట్టరీత్యా నేరం. పోలింగ్ కేంద్రాల వద్ద 100 మీటర్ల పరిధిలో గుంపులు, ప్రచారం పూర్తిగా నిషేధం. శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలపై కఠినంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. జిల్లా పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు, ఘటనలు గమనించిన వెంటనే దగ్గరి పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోరుతున్నారు.

# బిఆర్ఎస్ నుండి నలుగురు సర్పంచులు ఏకగ్రీవం

**గత అభివృద్ధినీ ఆదరించిన ప్రజలకు అండగా నిలబడతా**

**ప్రతిపక్ష పార్టీగా నాలుగు సర్పంచు స్థానాలు సాధించడం ప్రజల ఆశీర్వాదం..**

**ఇది శుభ పరిణామంమాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**



**వనపర్తి బ్యూరో డిసెంబర్ 3 జనంసాక్షి**

మొదటి దశ గ్రామ పంచాయితీ ఎన్నికల్లో, బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను ఏక గ్రీవంగా ఎన్నుకున్న గ్రామ ప్రజలకు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

బిఆరెస్ పార్టీకి అండగా నిలిచిన, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఓటమి గెలుపులతో సంబంధం లేకుండా ప్రజల మధ్య ఉంటూ నిరంతరం ప్రజ సమస్యల పట్ల స్పందించామని, ప్రజలు బి.ఆర్.ఎస్ పార్టీయే మాకు అండ అని నమ్మి నలుగురు సర్పంచులను ఏకగ్రీవం చేశారని, ఇదే ఉత్సాహముతో పార్టీ శ్రేణులు కష్టపడి పని చేసి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించి,గత ప్రభుత్వ పథకాలను ప్రజలకు గుర్తు చేసి ప్రజల అభిమానాన్ని సంపాదించి స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ దుందుభి మోగించాలని పిలుపునిచ్చారు.

**మొదటి దశలో బీఆర్ఎస్ పార్టీకి ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్‌లు:**

1. కొడవత్ శాంతి (భర్త: కొడవత్ కృష్ణ నాయక్) గ్రామం కర్నె తండా, మండలం: ఘన్పూర్ రెండోసారి ఏకగ్రీవ విజయం
2. కేతావత్ చంద్రమ్మ (భర్త: ముదావత్ పందు) గ్రామం:కోతులకుంటతండా, మండలం: ఘన్పూర్
3. ముదావత్ కవిత (భర్త ముదావత్ శంకర్) గ్రామం అముదాలకుంట తండా, మండలం గోపాలపేట
4. బంగారయ్య గ్రామం లక్ష్మీదేవిపల్లి, మండలం గోపాలపేట

గ్రామీణాభివృద్ధికి బీఆర్ఎస్ పాలనలో అందించిన సంక్షేమ పథకాలను గుర్తుచేసుకుని, మా అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకున్న ప్రజల విశ్వాసానికి కట్టుబడి పనిచేస్తాం అని మరొక్కసారి ఏకగ్రీవం చేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

## పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ద్వారా కేటాయింపు

**- జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్**



**గద్వాల నడిగడ్డ, డిసెంబర్ 3 (జనం సాక్షి)**

2వ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల తొలి విడత పోలింగ్ సిబ్బందిని ర్యాండమైజేషన్ ద్వారా కేటాయింపు ప్రక్రియ పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు. బుధవారం ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్‌లో ఎన్నికల సాధారణ పరిశీలకులు గంగాధర్‌తో కలిసి తొలి విడత పోలింగ్ సిబ్బందికి రెండవ ర్యాండమైజేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గద్వాల, ధరూర్,కేటీ దొడ్డి,గట్టు మండలాల్లో నిర్వహించనున్న తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మొత్తం 974 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. వీటిలో విధులు నిర్వర్తించడానికి పీఓలు 974, ఓపీఓలు 1,236 సిబ్బందిని రెండవ ర్యాండమైజేషన్ ద్వారా ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఒక్కో మండలానికి సంబంధించిన గ్రామ పంచా యతీలలో సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల కోసం అవసరమైన పోలింగ్ అధికారులను ర్యాండమైజేషన్ విధానంలో కేటాయించినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు పారదర్శకంగా ఎన్ఐసి సాఫ్ట్ వెర్ వినియోగిస్తూ ఆన్లైన్ లో ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో గ్రామస్థాయి ఎన్నికలను పరదర్శకంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఒ శ్రీకాంత్,జెడ్పీ డిప్యూటీ సి.ఈ.ఓ నాగేంద్రం, ఈడియం శివ, తదితరులు పాల్గొన్నారు.

# పక్కాగా నామినేషన్ల ప్రక్రియ

**ఎన్నికల సంఘం నియమాలు తప్పనిసరిగా అమలు చేయాలి**

**సాధారణ పరిశీలకులు భారతి లక్ష్మి నాయక్**



**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 3 (జనం సాక్షి):**

పక్కాగా నామినేషన్ల ప్రక్రియ చేపట్టాలని, ఎన్నికల సంఘం నియమాలను పాటించాలని సాధారణ పరిశీలకులు భారతి లక్ష్మి నాయక్ అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు భారతి లక్ష్మి నాయక్ బుధవారం నామినేషన్ స్వీకరణ కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. రామాయంపేట, నార్సింగ్ మండల కేంద్రాల్లోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించారు. నామినేషన్ కేంద్రం లో నామినేషన్ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. రిజిస్టర్లు పరిశీలించారు. ఎంపీడీఓ కార్యాలయానికి చేరుకుని ఎన్నికల సామాగ్రిని పరిశీలించారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించిన అఫిడవిట్ లను ఏ రోజుకు ఆ రోజు నోటీసు బోర్డులపై ప్రదర్శిస్తూ, జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, పై అధికారులను సంప్రదించాలని సూచించారు.


# సేవ్ గచ్చు బావి నినాదంతో ముందుకు సాగుతున్న జైపాల్



- ఆదివారం గచ్చుబావి సుందరీకరణకు స్వచ్ఛంద శ్రమదానం
- స్వచ్ఛందంగా శ్రమదానంలో పాల్గొనాలని పిలుపు

**జడ్చర్ల, డిసెంబర్ 3 (జనంసాక్షి):**





జడ్చర్ల మున్సిపాలిటీలోని కావేరమ్మపేట శివాలయం ఎదురుగా ఉన్న గచ్చు బావికి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు పట్టణానికి చెందిన న్యూస్ ఎట్ జెసిఎల్ రిపోర్టర్ బోడ జైపాల్ ముందుకు వచ్చారు. 300 ఏండ్ల క్రితం కావేరమ్మపేటకు చెందిన పాలది వంశస్తులు నిర్మించిన గచ్చు బావి కాలక్రమేణ శిథిలావస్థకు చేరింది. ఏండ్ల చరిత్ర కలిగిన గచ్చు బావి పూర్వ వైభవాన్ని నోచుకో లేకపోయింది. విషయం తెలిసిన విషయం తెలిసిన బోడ జైపాల్ పురాతన కట్టడాలను, మెట్ల బావులను కాపాడాలని నినాదంతో గచ్చుబావి బాగు చేసేందుకు ముందుకు వచ్చాడు. దాంతో కొద్ది రోజులుగా చారిత్రిక కట్టడాల సంరక్షణకు సహకరించాలని జైపాల్ సామాజిక మాధ్యమాల ద్వారా పిలుపునివ్వడంతో నవంబర్ 30వ తేదీ ఆదివారం నుంచి గచ్చు బావిలో ఉన్న చెత్త తొలగింపు పనులు చేపట్టారు. అతనికి మద్దతుగా మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ పుష్పలత, కౌన్సిలర్లు బుక్క మహేష్, కుమ్మరి రాజు, చైతన్య చౌహాన్, జ్యోతి రెడ్డి, రమేష్, స్థానిక కౌన్సిలర్లు, డిగ్రీ కళాశాల అధ్యాపకుడు డాక్టర్ సదాశివయ్య, మార్కెట్ చైర్ పర్సన్ జ్యోతి రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, కావేరమ్మపేట, జడ్చర్ల కు చెందిన యువకులు, రాజకీయ పార్టీలకు, కులాలకు అతీతంగా నాయకులు, యువకులు, జిల్లా నలుమూలల నుంచి యువకులు కదిలి వచ్చి మద్దతును తెలుపుతున్నారు. బావికి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ప్రతిరోజు శ్రమదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. దీనితో పాటు 7వ తేది ఆదివారం సేవ్ గచ్చు బావి చాలెంజ్ కార్యక్రమం లో భాగంగా భారీ ఎత్తున శ్రమదాన కార్యక్రమం నిర్వహించే దుకు ఏర్పాట్లను చేస్తున్నారు. అందుకు కావేరమ్మ పేట, జడ్చర్ల పట్టణంతో పాటు, జిల్లా నలుమూలల నుంచి స్వచ్ఛందంగా యువతి, యువకులు, అన్ని సంఘాల, పార్టీల నాయకులు కులాలకు, మతాలకు, రాజకీయాలకు అతీతంగా హాజరై శ్రమదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, యువకులు తమ విలువైన సమయాన్ని కేటాయించి గచ్చుబావికి పూర్వ వైభవం తీసుకు వచ్చేందుకు ముందుకు రావాలని జైపాల్ పిలుపునిచ్చారు.







# శాంతి భద్రతల పరిరక్షణలో కీలక పాత్ర హోంగార్డులు





**- జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు**

**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 3 (జనం సాక్షి ):**

శాంతి భద్రతల పరిరక్షణలో హోంగార్డులు కీలక పాత్ర పోషిస్తున్నారని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు అన్నారు. హోమ్ గార్డు రైసింగ్ డే (డిసెంబర్ 6) ను పురస్కరించుకొని బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణంలోని గ్రౌండ్‌లో హోమ్ గార్డు సిబ్బందికి క్రీడా పోటీలను జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, హోమ్ గార్డు సిబ్బంది జిల్లా శాంతి భద్రతల పరిరక్షణలో కీలకమైన పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. సిబ్బందిలో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, జట్టు భావన పెంపొందించడంలో క్రీడలు విశేషంగా దోహదం చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాలీబాల్, కబడ్డీ వంటి క్రీడా పోటీలను నిర్వహించారు. పోటీల్లో పాల్గొన్న హోమ్ గార్డు సిబ్బంది ఉత్తేజంగా తమ ప్రతిభను ప్రదర్శించారు. విజేతలకు డిసెంబర్ 6న జరగనున్న రైసింగ్ డే పరేడ్ కార్యక్రమంలో బహుమతులు ప్రదానం చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్, ఏఆర్ డీఎస్పీ రంగా నాయక్, ఆర్ఐలు రామకృష్ణ, శైలేందర్, ఆర్ఎస్ఐలు హోమ్ గార్డు సిబ్బంది పాల్గొన్నారు.

# మైనర్లు డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవు

ట్రాఫిక్ ఎస్సై కృష్ణ చైతన్య

**నారాయణపేట జిల్లా బ్యూరో డిసెంబర్ 3(జనం సాక్షి):** నారాయణపేట జిల్లా కేంద్రంలో మైనర్లు వాహనాలు నడుపుతున్న వాహనాలను పట్టుకుని మైనార్లకు కౌన్సిలింగ్ నిర్వహించిన ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలకు అవకాశం ఎక్కువగా ఉంటుందని, చట్టపరంగా ఇది తీవ్రమైన నేరమని తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఓల్డ్ బస్టాండ్ వద్ద ట్రాఫిక్ పోలీసులు తనిఖీలు నిర్వహించగా, వాహనాలు నడుపుతున్న అనేకమంది మైనర్లను గుర్తించి, వారికి కేసులు నమోదు చేశారు. అలాగే తల్లిదండ్రులపై కూడా మోటార్ వాహన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మైనర్లు డ్రైవింగ్ చేస్తే తల్లిదండ్రులే బాధ్యత వహించాలన్నారు.వాహనదారులు హెల్మెట్ ధరించడం,రూల్స్ పాటిం చడం తప్పనిసరి అని తెలిపారు.మైనర్ల వాహన నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో ఎలాంటి రాజీ లేకుండా చర్యలు కొనసాగు తాయని స్పష్టం చేశారు.ప్రమాదం జరిగినప్పుడు ఇన్సూరెన్స్ వర్తించకపోవడం, చట్టపరమైన కేసులు ఎదుర య్యే అవకాశం ఎక్కువని ప్రజలకు అవగాహన కల్పించారు.పట్టుబడిన మైనర్లు, వారి తల్లిదండ్రులకు ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యం లో కౌన్సిలింగ్ నిర్వహించి, రోడ్డు భద్రతా నిబంధనలు, వాహన నడపడంకు సంబంధించిన చట్టాలు, వాటివల్ల కలిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు.జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు మైనర్ల డ్రైవింగ్‌పై జీరో టాలరెన్స్‌తో చర్యలు కొనసాగుతాయి.రాబోయే రోజుల్లో కూడా ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తాం అని ప్రజలు చట్టాలు, భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది, వాహనదారులు, మైనర్లు పాల్గొన్నారు.





## వాల్మీకి పూజారులకు వస్త్రాల పంపిణీ

**మల్దకల్ డిసెంబర్ 3 (జనంసాక్షి)**
ఆదిశేలాక్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారంపట్వారి అరవిందరావు, పట్వారి అనిల్ ఆధ్వర్యంలో 300 మంది వాల్మీకి పూజారులకు వస్త్రాలు అందజేశారు. దేవాలయ కళ్యాణమండపంలో జరిగిన ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాదరావు, ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో వాల్మీకి పూజారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సీతారాంరెడ్డి,మాజీ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి,అర్చకులు రమేష్ చారి, మధుసూదనాచారి,రవి, సౌమేంద్ర,చంద్రశేఖరరావు తదితరులు పాల్గొన్నారు.

# మహా పాదయాత్ర స్వాములకు ఘన సన్మానం



**పెబ్బేరు డిసెంబర్ 3 (జనం సాక్షి)**
పెబ్బేరు నుంచి గత నెల లో ఇరుముడితో శబరిమలై వరకు మహా పాదయాత్ర గా వెళ్లిన అరవింద్ స్వామిని, కార్తీక్ స్వాములు పాదయాత్ర చేపట్టారు .ఈ సందర్భంగా 30 రోజులపాటు శబరిమలై వరకు నడుచుకుంటూ వెళ్లి స్వామివారిని దర్శించుకుని, బుధవారం పెబ్బేరు శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయం కు చేరుకున్నారు. స్వాములు చేసిన యాత్ర విశేషాలు ముచ్చటించి... కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. వారి అనుకున్న కోరికలు నెరవేరి అయ్యప్ప స్వామి అనుగ్రహం వారిపై కుటుంబ పై ఉండాలని అయ్యప్ప స్వాములు దీవించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి వడ్డే ఈశ్వర్ గురుస్వామి, తిమ్మాపూర్ నారాయణ గురు స్వామి, వీర బొజ్జా గురుస్వామి, మేకల ఎల్లయ్య గురుస్వామి, సత్యానంద రెడ్డి గురు స్వామి, జి.బాలవర్ధన్ గురు స్వామి, ఎల్లారెడ్డి గురు స్వామి స్వాములు పాల్గొన్నారు.

## గ్రామ పరిపాలన అధికారుల మండల కమిటీ ఎన్నిక

**ఉర్కొండ డిసెంబర్ 03, ( జనం సాక్షి )**
గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట కమిటీ ఆదేశానుసారం జిల్లా అధ్యక్ష , కార్యదర్శి పిలుపుమేరకు ఊర్కొండ మండల నూతన కమిటీని జిల్లా ప్రధాన కార్యదర్శి వినయ్ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. కమిటీ అధ్యక్షులుగా మహమ్మద్ సాజిత్ ,కార్యదర్శిగా యం.సునీత, కోశాధికారి , పి. నాగరాజు, ప్రచార కార్యదర్శి పుష్పలత ను కమిటీ సభ్యులుగా నియ మించడం జరిగింది.

ఈ సందర్భంగా తహశీల్దార్ యూసుఫ్ అలీని జిల్లా కమిటీ సన్మానించడం జరిగినది .అలాగే జిల్లా ప్రధాన కార్యదర్శి వినయ్ ని , నూతనంగా ఏర్పడిన మండల కమిటీ అధ్యక్ష కార్యదర్శులను తహశీల్దార్ సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఏ.శంకర్ ,కల్వకుర్తి డివిజన్ అధ్యక్షులు టి.ఆంజనేయులు మండల జిపిఓ లు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# శ్రీకాంత చారికి నివాళ్లు



**వనపర్తి బ్యూరో డిసెంబర్3 జనంసాక్షి**
తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన కాసోజు.శ్రీకాంత చారి వర్ధంతి సందర్భంగా మాజీ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి స్వగృహంలో బి.ఆర్.ఎస్ శ్రేణులతో కలసి ఆయన చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కె.సి.ఆర్ దీక్షను భగ్నం చేస్తూ తెలంగాణ ఉద్యమాన్ని నీరుగార్చడానికి అనాటి ప్రభుత్వం కుట్రలను నిరసిస్తూ కె.సి.ఆర్‌కి మద్దతుగా ఆత్మార్పణ చేసుకున్నమొట్ట మొదటి తెలంగాణ ఉద్యమకారుడు శ్రీకాంత చారి అని కొనియాడారు. శ్రీకాంత చారి మరణంతో తెలంగాణ ఉద్యమం కె.సి.ఆర్ నాయకత్వములో విద్యార్థి లోకం ఉవ్వెత్తున ఎగిసిపడి తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డదని అని అన్నారు. సూర్యచంద్రులు ఉన్నంతవరకు తెలంగాణలో శ్రీకాంత చారి పేరు ఉంటుందని అన్నారు.నివాళులు అర్పించిన వారిలో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి.శ్రీధర్, మార్క్ ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,మండల పార్టీ అధ్యక్షులు కే.మాణిక్యం,న్యాయవాదులు వెంకట్ రామ్ రెడ్డి, అనంత రెడ్డి,మాజీ కౌన్సిలర్స్ఆవుల.రమేష్ ,నాగన్న యాదవ్,కంచ.రవి,ప్రేమ్ నాథ్ రెడ్డి,స్టార్.రహీమ్,ఇమ్రాన్,జోహెబ్ హుస్సేన్, చిట్యాల రాము,మంద. రాము హరీఫ్ పాషా, ఎ. కే.పాషా, అనపటి.రాము, మునికుమార్, ముద్దుసార్,వెంకటేశ్వరమ్మ,అరుణ, భగవంత్ గౌడ్,వెంకటేష్ సాగర్,తదితరులు ఉన్నారు.

# కృష్ణ మండలంలో నామినేషన్లు షురూ..

## మొదటి రోజు సర్పంచ్‌కు 5, వార్డు సభ్యులు 6 నామినేషన్లు

**కృష్ణ, డిసెంబర్ 3 (జనం సాక్షి):** కృష్ణ మండలం పరిధిలోని గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నామినేషన్ ప్రక్రియ బుధవారం ప్రారంభమైంది. మండలంలోని 13 గ్రామ పంచాయతీలకు, 120 వార్డులకు సంబంధించి మొత్తం నాలుగు క్లస్టర్లు ఏర్పాటు చేసి స్వీకరణ ప్రారంభించినట్లు ఎన్నికల అధికారి తెలిపారు.

మొదటి రోజే సర్పంచ్ పదవికి ఐదు, వార్డు సభ్యులకు 6మంది నామినేషన్లు దాఖలు అయినట్లు అధికారులు వెల్లడించారు. వివరాలు కున్సి క్లస్టర్ లో సర్పంచ్ పదవికి ఐనాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తి, ముడుమల్ క్లస్టర్ లో మురహరిదొడ్డి గ్రామానికి చెందిన మహిళ, కృష్ణ క్లస్టర్ లో కృష్ణ గ్రామానికి చెందిన వ్యక్తి, హిందూపూర్ గ్రామానికి చెందిన ఒకరు, కుసుమూర్తి గ్రామానికి చెందిన ఒకరు, మొత్తం సర్పంచ్ పదవికి కు ఐదు, వార్డుకు ఆరు దాఖలయ్యాయి అని తెలిపారు. నామినేషన్ల స్వీకరణకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టారు. ప్రతి గ్రామంలో కాకుండా మూడు, నాలుగు గ్రామాలకు కలిపి ఒక క్లస్టర గా, ఏర్పాటు చేశారు. సర్పంచ్, వార్డు సభ్యులు స్థానాలకు పోటీ చేసేవారు. ఆయ క్లస్టర్ తమ నామినేషన్లలో దాఖలు చేశారు. కేంద్రంలో పంచాయతీల వారీగా నామినేషన్ల కోసం కౌంటర్లను ఏర్పాటు చేశారు. ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు నామినేషన్లను స్వీకరించారు.

# ఘనంగా పడమటి అంజన్న ప్రభోత్సవం..

పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు



**మక్తల్, డిసెంబర్ 03 (జనంసాక్షి)**
మఖ్తల్ పట్టణంలోని పడమటి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రెండో రోజు ప్రభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఉదయం స్వామి వారికి పవమాన హోమం చేశారు. సాయంత్రం నెమలి వాహనంపై స్వామి వారి ఉత్సవ మూర్తిని ఉంచి ఊరేగించారు. అనంతరం ప్రభోత్సవంలో భాగంగా చిన్న రథంపై స్వామి వారిని ఉంచి భక్తులు రథాన్ని లాగారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ప్రాణేశాచారి, ఈవో కవిత, అర్చకులు ఆనంద తీర్థాచారి, విష్ణు తీర్థాచారి, అరవిందాచారి, విద్వాన్ రాఘవేంద్రాచారి, గోవింద్ రావు, ఆలయ సిబ్బంది శ్రీనివాస్, ధార్మిక సంస్థల ప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**నేడు పడమటి అంజన్న రథోత్సవం**
గురువారం పడమటి ఆంజనేయ స్వామి రథోత్సవ కార్యక్రమం కన్నుల పండువగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులు లక్షలాదిగా తరలివచ్చే అవకాశం ఉండడంతో కట్టుదిట్ట ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టామని తెలిపారు. భక్తులు సైతం నిబంధనలు పాటించి సహకరించాలని కోరారు.

# ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ ప్రజలలో డిజిటల్ భద్రతపై చైతన్యం



**గద్వాల నడిగడ్డ,డిసెంబర్ 3 (జనం సాక్షి)**
సైబర్ ప్రపంచం వేగంగా విస్తరిస్తున్న తరుణంలో ప్రజల భద్రతను కాపాడే కర్తవ్యాన్ని మరింత బలపరిచే లక్ష్యంతో, రాష్ట్రవ్యాప్తంగా పోలీసు శాఖ "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింద జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు అన్నారు.ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి సైబర్ మోసాలు,వాటిని నివారించే మార్గాలపై అవగాహన పెంచడం ప్రధాన ఉద్దేశ్యం అని,జోగులాంబ గద్వాల జిల్లాలో ఈ కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా అమలు చేయాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఆయన పర్యవేక్షణలో డి 4సి సిబ్బంది నిర్వహిస్తున్న నెలవారి "సైబర్ జాగృక్తా దివాస్" లో భాగంగా బుధవారము చెనుగోనిపల్లె గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.నేటి డిజిటల్ వాతావరణంలో చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద నష్టానికి దారితీస్తుందని వారు స్పష్టంచేశారు. ఆన్లైన్ లావాదేవీలు పెరగడం,సోషల్ మీడియా వినియోగం విస్తరించడం వంటివి సైబర్ నేరగాళ్లకు కొత్త అవకాశాలను తెచ్చిపెట్టాయని,లోన్ అప్ ఫ్రాడ్,ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, ఏపీకే ఫైల్స్ ఫ్రాడ్, జాబ్ ఫ్రాడ్,ఫేక్ ట్రేడింగ్ మొదలగున్న రకాల ఫ్లాట్స్ ప్రస్తుతం జరుగుతున్నట్లు తెలిపారు.అందుకే ప్రతి పౌరుడు అప్రమత్తంగా ఉండటం తప్పనిసరని అధికారులు పేర్కొన్నారు.పోలీసులు ముఖ్యంగా గోల్డెన్ అవర్ ప్రాముఖ్యతను వివరించారు. సైబర్ మోసం జరిగిన వెంటనే మొదటి గంటలో 1930 హెల్ప్లైన్ కు కాల్ చేస్తే కోల్పోయిన డబ్బును తిరిగి పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ఈ సమాచారం విద్యార్థులు, ప్రజల్లో మంచి స్పందన కలిగించింది.డిజిటల్ అరెస్ట్ పేరిట మోసం చేసే కొత్త తరహా నేరాలకు కూడా అధికారులు ప్రత్యేకంగా దృష్టి ఆకర్షించారు. పోలీసు శాఖ ఎటువంటి సందర్భంలోనూ ఆన్లైన్ లేదా వీడియో కాల్ ద్వారా అరెస్ట్ చేయదని, అలాంటి విధానాలు పూర్తిగా మోసపూరితమని హెచ్చరించారు. భయపెట్టి డబ్బు దోచుకునే ప్రయత్నాలను ప్రజలు నిర్లక్ష్యంగా తీసుకోవాలని, ఇలాంటి మోసాల బారిన పడకుండా ఉండాలని సూచించారు.డిసెంబర్ 2 నుండి జనవరి 12 వరకు కొనసాగనున్న "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" ప్రచారం ద్వారా ప్రతి ఇంటికి సైబర్ భద్రత సందేశాన్ని చేరవేయడం లక్ష్యంగా పోలీసులు ముందుకు సాగుతున్నారు. గ్రామాలు,పాఠశాలలు, పట్టణ ప్రాంతాల్లో ప్రచారం చేసి ప్రజల్లో అవగాహన పెంచే చర్యలు చేపడుతున్నారు. సైబర్ నేరాలపై పోరాటంలో ప్రజల భాగస్వామ్యం కీలకమని, అప్రమత్తతే ప్రధాన ఆయుధమని డి 4 సి సిబ్బంది తెలిపారు.ఈ కార్యక్రమంలో డి 4 సి సిబ్బంది రమేష్ చారి, గద్వాల టౌన్ సైబర్ వారియర్ రాజు,పాఠశాల హెడ్మాస్టర్ జి. ఉమాదేవి,ఉపాధ్యాయులు రాజేశ్వరి, సురేందర్,అబ్దుల్ అయుబు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మలిదశ ఉద్యమానికి ఊపిరి పోసిన వీరుడు శ్రీకాంత చారి

## మాజీ మంత్రి లక్ష్మారెడ్డి



**జడ్చర్ల, డిసెంబర్ 3 (జనంసాక్షి):** తెలంగాణ మలిదశ ఉద్యమానికి ఊపిరి పోసిన వీరుడు శ్రీకాంతా చారి అని, ఆయన చేసిన త్యాగం చిరకాలం నిలిచిపోతుందని మాజీ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేసిన అమరుడు కాసోజు శ్రీకాంత చారి 16వ వర్ధంతి సందర్భంగా బుధవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో శ్రీకాంతా చారి చిత్ర పటానికి మాజీ మంత్రి సి. లక్ష్మారెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.
ఈ సందర్భంగా శ్రీకాంతాచారి త్యాగాన్ని గుర్తు చేసుకున్నారు. శ్రీకాంతా చారిని తెలంగాణ సమాజం ఎప్పటికీ మరిచి పోదన్నారు. ముందుగా మున్సిపాలిటీ పరిధిలో మృతి చెందిన జడ్చర్ల మాజీ సర్పంచ్ చింతకాయల పెంటయ్య పార్థివ దేహానికి మాజీ మంత్రి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు యాదయ్య, వీరేష్, పిట్టల మురళి నర్సింలు, శ్రీకాంత్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమా..?





**- గుంతలో పడిన కారు, బైక్**

**గద్వాల టౌన్ డిసెంబర్ 3 జనంసాక్షి**
జిల్లా కేంద్రంలోని గద్వాల నుండి అయిజ కు వెళ్లే ప్రధాన రహదారి నందు మెలచెర్వు చౌరస్తాలో రోడ్డు పనుల్లో భాగంగా తవ్విన రోడ్డులో పిల్లిగుండ్ల కాలనీకి వెళ్లే ప్రధాన తాగునీటి పైప్ లైన్ పగిలింది.రోడ్డు నిర్మాణం కొరకు తొవ్విన లోతైన గుంతలో నీరంతా చేరి రోడ్డు కనిపించకుండా మారింది. దీంతో వాహనదారులు గమనించకుండా వెళ్లడంతో ఓ కారు ద్విచక్ర వాహనదారుడు ఆ గుంతలో పడిపోయారు.అక్కడ ఉన్న స్థానికులతో రోడ్డు పని చేస్తున్న జెసిబి సహాయంతో కారును బయటకు తీశారు.మరో వ్యక్తి ద్విచక్ర వాహనంపై రాగా గుంతలో పడిపోయాడు ద్విచక్ర వాహనాన్ని ఆ వ్యక్తిని బయటకు లాగారు.రోడ్డు పనుల్లో ఎలాంటి నివారణ చర్యలు చేపట్టకపోవడంతో వాహనదారులు ఇలా ప్రమాదాలకు గురవుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. మల్దకల్ మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి జాతర ఉండడంతో ఈ రహదారి గుండా రాకపోకలు భారీగా పెరిగిపోయాయి.కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అధికారులు స్పందించి కాంట్రాక్టర్ తో చర్చించి ప్రమాదాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని అక్కడ ఉన్న ప్రజలు చర్చించుకుంటున్నారు.




# వికలాంగుల విద్యార్థులకు ఆట పోటీలు

**మల్దకల్ డిసెంబర్ 3 (జనంసాక్షి)**
మండల కేంద్రంలోనిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ వికలాంగ దినోత్సవం బుధ వారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని వికలాంగ విద్యార్థులకు డ్రాయింగ్, కుర్చీలాట, పరుగు పందెము మొదలగు ఆటలు నిర్వహించారు. మండల విద్యాధికారి సురేష్ మాట్లాడుతూ అంగవైకల్యం శరీరానికే గాని మనసుకు కాదు అని ఎంతోమంది అంగవైకల్యం ఉన్నవారు ఎన్నో గొప్ప విజయాలను సాధించాలని,వారిని స్ఫూర్తిగా తీసుకొని వారిలాగే అత్యున్నత స్థాయికి ఎదగాలని సందేశం ఇస్తూ ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు నగదు పారితోషికం కూడా ప్రదానం చేశారు. వికలాంగుల విద్య కొరకు ప్రత్యేకముగా నియామకం కాబడిన ఉపాధ్యాయులు అమీర్ పాషా, ప్రశాంతి , వెంకటేశ్వరమ్మ, సుజాతలఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుందర్,రాజేశ్వర్ రెడ్డి సుహాసిని,రమణమ్మ, ప్రశాంతి, మల్లిక తదితరులు పాల్గొన్నారు.

# మాగనూర్‌లో మొదలైన నామినేషన్ల పూర్వం..



**మాగనూర్ డిసెంబర్ 3 (జనం సాక్షి)**
గ్రామ పంచాయితీ 3వ విడత ఎన్నికల్లో భాగం గా బుధవారం మండలంలో నామినేషన్ల పర్వం ప్రారంభం అయింది.తొలిరోజు నాలుగు కస్టర్లలో సర్పంచ్ స్థానానికి 7 మంది అలాగే వార్డ్ మెంబర్ స్థానాలకు 16 మంది సభ్యులు నామినేషన్ వేయడం జరిగిం దని ఎంపిడిఓ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు ఐదు తేదీల వరకు నామినేషన్లు వేసుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు.

## ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

**అచ్చంపేట డిసెంబర్ 3 (జనం సాక్షి) :** దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలని అచ్చంపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ అరుంధర్ రావ్ అన్నారు. బుధవారం మండల వనరుల కేంద్రం నందు నిర్వహించిన ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దివ్యాంగులు ప్రభుత్వం అందించే అన్ని రకాల విద్యా సదుపాయాలని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. దివ్యాంగులు కూడా సాధారణ పిల్లలవలె సాధారణ పాఠశాలలో చదువుకునే విధంగా తల్లిదండ్రులు కృషి చేయాలని కోరారు. దివ్యాంగుల కోసం ప్రభుత్వం విద్యాపరంగా కల్పిస్తున్న సౌకర్యాలను మరియు రాయితీల గురించి తెలిపారు. ఎంపిడిఓ అరుంధర్ రావు, మండల విద్యాధికారి జీవన్ కుమార్, పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు గోపాల్ , పాఠశాల ప్రధానోపాధ్యా యులు శ్రీమతి సరళ, బిచ్యా నాయక్ మరియు ప్రత్యేక విద్య ఉపాధ్యాయులు శ్రీలత, కళ్యాణి, శైలజ కంప్యూటర్ ఆపరేటర్ పూజిత, సి ఆర్ పి స్వాతి తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా దివ్యాంగుల దినోత్సవ వేడుకలు



**గద్వాల టౌన్ డిసెంబర్3 జనంసాక్షి**
గద్వాల పట్టణంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయ సమావేశం మందిరంలో మెప్మా గద్వాల మున్సిపాలిటీ ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ జానకిరామ్ సాగర్ దివ్యాంగులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని మున్సిపాలిటీ పరిధిలో అర్హులైన దివ్యాంగులకు అన్ని సంక్షేమ పథకాలు అందేలా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.మెప్మా ద్వారా దివ్యాంగుల సంఘాల ఏర్పాటుకు సంబంధిత సిబ్బందికి ఎప్పటి కప్పుడు సూచనలు ఇస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు చంటి,వీరస్వామి,దివ్యాంగుల ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మీకాంతరెడ్డి,మెప్మా అధికారులు వెంకటేశ్వర్లు, శ్రీకర్,పట్టణ వికలాంగుల సామాఖ్య నాయకులు శాలిమియా,ఎజాజ్,దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల్లో సృజనాత్మకతను గుర్తించండి

**పెబ్బేరు డిసెంబర్3 (జనం సాక్షి)**



ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఎమ్మార్సీ పెబ్బేర్ పాఠశాల యందు ఈ కార్యక్రమం జరుపుకోవడం జరిగింది. దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈవో జయ రాములు గారు,ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది. ఎంఈఓ గారు మాట్లాడుతూ వికలాంగులకు విద్య మరియు ఫిజియో థెరపీ, స్పీచ్ థెరపీ అందించడం వల్ల దివ్యాంగులలో మార్పు తీసుకురావచ్చు అని దీనిని దివ్యాంగుల తల్లిదండ్రులు వినియోగించు కోవాలని ఆయన కోరారు. సమగ్ర శిక్ష నుండి దివ్యాంగులకు అందిస్తున్న సేవలు సదుపాయాల గురించి కూడా చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుదర్శన్ , ఉపాధ్యాయులు రాధా సంధ్య పి మహేష్, వెలుగు సిబ్బంది వెంకటేష్, అశోక్, హరిశంకర్ మరియు దివ్యాంగ విద్యార్థులు వారి తల్లితండ్రులు పాల్గొన్నారు. డ్రాయింగ్ లో పాల్గొన్న దివ్యాంగ విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## శ్రీరంగాపురం మండలం వివిధ గ్రామాల సర్పంచులు వార్డు మెంబర్ల నామినేషన్ వివరాలు

**శ్రీరంగాపూర్ డిసెంబర్ 3 జనం సాక్షి.**
శ్రీరంగాపురం మండల పరిధిలోని వివిధ గ్రామాలలో మూడవ విడత గ్రామపంచాయతీ నామినేషన్ కార్యక్రమంలో ఈరోజు వివిధ గ్రామాలలో నామినేషన్లు స్వీకరించిన గ్రామాల వారీగా జానంపేట సర్పంచు 1 వార్డు మెంబర్లు 11 నామినేషన్లు, కంబాలాపూర్ ఒక్క నామినేషన్ కూడా నమోదు కాలేదు, నా గరాల సర్పంచ్కు 1 వార్డు మెంబర్ 4 నామినేషన్లు, నాగసాని పల్లె సర్పంచ్కు 1 వార్డు మెంబర్ 1 నామినేషన్లు, సేరుపల్లె రెండు సర్పంచ్కు 2, శ్రీరంగాపురం 1సర్పంచ్ 4 వార్డు మెంబర్లు నామినేషన్స్, తాటిపాములకు నుండి ఒక్క నామినేషన్ కూడా నమోదు కాలేదు, వెంకటాపూర్ వార్డు మెంబర్ కు ఒకటి మాత్రమే నామినేషన్ దాఖలు చేయడం జరిగినది. మండలంలో ఎనిమిది గ్రామపంచాయతీలలో మొత్తము ఆరు సర్పంచ్ కు 21 వార్డు మెంబర్లకు ఈరోజు నామినేషన్ సమర్పించినట్లు మండల ఎంపీడీవో రవి నారాయణ ,ఎంపీ ఓ రాజు ,వివరాలు తెలియజేశారు.

# రెండో విడతలో జోరుగా నామినేషన్లు

సర్పంచ్ పదవికి 7 మంది, 10 వార్డులకు 26 మంది,అలాగే అమిరెడ్డి పల్లి పంచాయితీలో సర్పంచ్ పదవికి 6 మంది, 10 వార్డులకు 29 మంది నామినేషన్లు దాఖలు చేశారు. అపిరెడ్డి పల్లి పంచాయితీలో సర్పంచ్ పదవికి 9 మంది, 10 వార్డులకు 31మంది, అప్పక పల్లి పంచాయితీలో సర్పంచ్ పదవికి 8మంది, 8 వార్డులకు 17 మంది నామినేషన్లు దాఖలు చేశారు. బైరం కొండ పంచాయతీలో సర్పంచ్ పదవికి 4గురు, 10వార్డులకు 20మంది,జలాల్ పూర్ పంచాయతీలో సర్పంచ్ పదవికి 7 మంది, 10 వార్డులకు21 మంది,ఎక్లాస్ పూర్ పంచాయితీలో సర్పంచ్ పదవికి 5 మంది, 10 వార్డులకు 22మంది నామినేషన్లు దాఖలు చేశారు. బోయిన్ పల్లి పంచాయితీలో సర్పంచ్ పదవికి 6 మంది, 8 వార్డులకు18 మంది,లక్ష్మి పూర్ పంచాయితీలో సర్పంచ్ పదవికి 5మంది 8 వార్డులకు 19 మంది, బోయిన్ పల్లి తాండా పంచాయితీలో సర్పంచ్ పదవికి ముగ్గురు,8 వార్డులకు 17 మంది నామినేషన్లు దాఖలు చేశారు. చిన్నజట్రం పంచాయతీలో సర్పంచ్ పదవికి 6మంది, 10 వార్డులకు 23 మంది, అంత్వార్ పంచాయితీలో సర్పంచ్ పదవికి ఒక్కరు మాత్రమే నామినేషన్ వేయగా 8 వార్డులకు 10 మంది నామినేషన్లు దాఖలు చేశారు. కోటకొండ పంచాయితీలో సర్పంచ్ పదవికి 11మంది,14 వార్డులకు46 మంది, ఊటకుంట తాండ పంచాయితీలో సర్పంచ్ పదవికి 7మంది,8 వార్డులకు 13 మంది నామినేషన్లు దాఖలు చేశారు. అలాగే జాజాపూర్ పంచాయితీలో సర్పంచ్ పదవికి ముగ్గురు, 12 వార్డులకు 32 మంది, శేర్నపల్లి పంచాయతీలో సర్పంచ్‌గా 7మంది,10 వార్డులకు 23 మంది నామినేషన్లు దాఖలు చేశారు. పేరపళ్ల పంచాయితీలో సర్పంచ్ గా 7మంది,10 వార్డులకు 22 మంది, మీది తాండ పంచాయితీలో సర్పంచ్ పదవికి 4గురు,8 వార్డులకు 8 మంది నామినేషన్లు దాఖలు చేశారు. అలాగే కొల్లంపల్లి పంచాయితీలో సర్పంచ్ పదవికి 11మంది,14 వార్డులకు 56 మంది,లింగంపల్లి పంచాయితీలో సర్పంచ్ పదవికి 5మంది,8 వార్డులకు 15 మంది,పిల్లిగుండ్ల తాండ పంచాయితీలో సర్పంచ్ పదవికి 5మంది,8 వార్డులకు 9 మంది, వందర గుట్ట తాండ పంచాయితీలో సర్పంచ్ గా 7 మంది,8 వార్డులకు 13 మంది నామినేషన్లు దాఖలు చేశారు. సింగారం పంచాయితీలో సర్పంచ్‌గా 8 మంది,10 వార్డులకు 16 మంది, శ్యాసాన్ పలి పంచాయితీలో సర్పంచ్ పదవికి 5మంది, 8 వార్డులకు 19 మంది నామినేషన్లు దాఖలు చేశారు. తిర్మలాపూర్ పంచాయతీలో సర్పంచ్ పదవికి ముగ్గురు, 12 వార్డులకు 29 మంది,మేక హన్మాన్ తాండ పంచాయితీలో సర్పంచ్ పదవికి 10 మంది, 8 వార్డులకు 12 మంది నామినేషన్లు దాఖలు చేశారు.

# మెలిగిరి పేట్ సర్పంచ్ స్థానం ఏకగ్రీవం



**సదాశివపేట డిసెంబర్ 3 (జనం సాక్షి)**
సదాశివపేట మండలం మెలిగిరి పేట్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఎండి షాబుద్దీన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం ఉపసహరణ చివరి రోజు కావడంతో బరిలో ఉన్న ఇద్దరిలో ఒకరు నాగిరెడ్డి ఉపసంహరించుకోవడంతో షాబుద్దీన్ నామినేషన్ ఒకటే కావడంతో ఆయన ఏకగ్రీవమయ్యారు. మెలిగిరి పేట్ గ్రామపంచాయతీ పరిధిలో 8 వార్డులు ఉం డగా, 8 వార్డులకు ఈనెల 11వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి. ఈ సందర్భంగా షాబుద్దీన్ మాట్లాడుతూ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజీఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డిల సహకారంతో మెలిగిరిపేట గ్రామపంచాయతీ అభివృద్ధికి కృషి చెప్పారు. తాను ఏకగ్రీవంగా సర్పంచ్ అయ్యేందుకు సహకరించిన తోటి నాయకులకు, మెలిగిరి పేట్ గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

# రెండు సర్పంచ్‌లు ఏకగ్రీవం



**రాజాపూర్, డిసెంబర్ 3(జనంసాక్షి) :**
స్థానిక సంస్థల ఎన్నికల మొదటి విడత నామినేషన్ల ప్రక్రియ తర్వాత మూడు రోజులు ఉపసంహారణ కు సమయం ఉండటంతో రెండు రోజులుగా మూగబోయినట్లు కనిపించిన గ్రామాల్లో చివరి రోజు ఒక్కసారిగా ఆశవాహులైన అభ్యర్థులు బేరసారాలు మొదలు పెట్టి కొందరు, నీకు ఉప సర్పంచ్ ఇస్తామని, రిజర్వేషన్ ను బట్టి ఒక్కో సమాజిక వర్గానికి ఒక వార్డుల పంపకాలతో అలా ఇలా అనకుండా నానా కష్టాలు పడి కొన్ని వార్డుల ఏకగ్రీవం, మండలంలోని 24 గ్రామ పంచాయతీ లకు రెండు సర్పంచ్‌లు ఏకగ్రీవంగా జరిగాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీ, ప్రతి పక్షపార్టీలు సమాన అభ్యర్థుల పోటీలో ఉన్నాయి. గ్రామాల్లో రేపటి నుండి ప్రచారహోరు మొదలవుతుంది.

# రాం రెడ్డి పల్లి సర్పంచ్ ఎన్నిక ఏకగ్రీవం

**సర్పంచ్ గా ఎన్నికైన ఓర్సు అలివేల**





**ఊర్కొండ డిసెంబరు 03, ( జనం సాక్షి )**
ఉర్కొండ మండలంలోని రాంరెడ్డి పల్లి సర్పంచ్ ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది. రాంరెడ్డి పల్లి గ్రామ పంచాయతీనీ రిజర్వేషన్లు భాగంగా జనరల్ మహిళకు కేటాయించడం జరిగింది.సర్పంచ్ గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్థానని,ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటనాని ఓర్సు అలివేల అన్నారు. ఈ సందర్భంగా ఏకగ్రీ వంగా ఎన్నికైనా సర్పంచ్ ఓర్సు అలివేల, వార్డు సభ్యుల లను పూలమాల శాలువాతో గ్రామ పెద్దలు సత్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పరిధిలో తాగునీటి నిర్వహణ,మెరుగైన పారిశుధ్యం, ప్లాస్టిక్ వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు వారి సలహాలు,సూచనలు స్వీకరించి గ్రామపంచాయతీని మరింత అభివృద్ధి మార్గంలో నడిపించేందుకు కృషి చేస్తాఅని అన్నారు..ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకుడు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గోపాల్ గుప్తా, వెంకటేష్, హరికిషన్, శ్రీను, గ్రామ పెద్దలు , మాజీ ప్రజా ప్రతినిధులు,ప్రజలు వార్డు సభ్యులు, నాయకులు తదితరులు ఉన్నారు.



## కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి

**: కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు జూపల్లి అరుణ్**

**వీపనగండ్ల డిసెంబర్ 4 ( జనం సాక్షి)**
వీపనగండ్ల మండల గోవర్ధనగిరి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు జూపల్లి అరుణ్ బాబు, కళ్యాణ్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా జూపల్లి అరుణ్ మాట్లాడుతూ గోవర్ధనగిరి గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా సూరిబాబును భారీ మెజర్ తో గెలిపించాలని అన్నారు. అలాగే స్థానిక సంస్థలు మండల కేంద్రంతో పాటు అన్ని స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను అన్ని గ్రామాలలో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నాయకులు నారాయణరెడ్డి, బాల్ రెడ్డి, వెంకటస్వామి, దర్గేష్, వెంకటస్వామి, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజం బలోపేతం చేయడానికి కమిటీలు

**- జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు**

**సంగారెడ్డి, డిసెంబర్ 03( జనం సాక్షి)**





వీరశైవ లింగాయత్ సమాజం బలోపేతం చేయడానికి విస్తృత స్థాయిలో కమిటీలు వేయడం జరుగుతుందని వీరశైవ లింగాయత్ సమాజం జిల్లా అధ్యక్షులు ఈపపల్లి నర్సింలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఇద్దరు సలహాదారులను బుధవారం రోజు ప్రకటించారు.
సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం గౌరవ సలహాదారుల ఎగా సంగారెడ్డి పట్టణానికి చెందిన వెన్న చక్రేశ్వర్, మరెల్లి అడివప్ప జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు ప్రకటించారు.

# గ్రామాలలో పర్యటించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**సదాశివపేట డిసెంబర్ 3 (జనం సాక్షి)** సదాశివపేట మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పర్యటించారు. మండల పరిధి ఏటిగడ్డ సంఘం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ జిల్లా కార్యదర్శి యాదగౌడ్ తండ్రి పార్టీ సీనియర్ నాయకుడు వెంకట్ గౌడ్ ఇటీవల మరణించిన విషయం తెలుసుస్ను ఎమ్మెల్యే చింత ప్రభాకర్ బుధవారం గ్రామానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి అమృతమ్మ ను పార్టీ నాయకులు సమన్వయంతో పార్టీ అభ్యర్థిని గెలిపించాలని తెలిపారు. అనంతరం మిల్గిరిపేట గ్రామంలో మాజీ ఉప సర్పంచ్ రమేష్ నూతన గృహప్రవేశంలో పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండల పరిధి రేగింతల గ్రామంలో కేరెల్లి శ్రీనివాస్ రెడ్డి స్వగృహంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పెద్ద గోల ఆంజనేయులు, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు అమరేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడిల సుమిత్ర సుధీర్ రెడ్డి,సీనియర్ నాయకుడు ఆత్మకూరు నగేష్, మాజీ ఎంపీటీసీ హనుమంత, మాజీ సర్పంచులు అమరేందర్ రెడ్డి, నల్లాల కుమార్, నాయకులు శంభు ప్రసాద్, కృష్ణారెడ్డి, శ్రీశైలం, హనుమంత్ రెడ్డి, హుస్సేన్, శ్రీనివాస్ రెడ్డి, శంకర్ రెడ్డి, అంజయ్య, యాదవ రెడ్డి, గోపాల్ రెడ్డి, నాయకులు పాల్గొనారు.



## తొలి రోజు 32 నామినేషన్ల దాఖలు

మండల ఎన్నికల అధికారిణి ఇఫత్

**న్యాల్ కల్, డిసెంబర్ 03, (జనం సాక్షి ):** మూడవ విడత స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ఈ నెల 3, బుధవారం తొలి రోజు 32 నామినేషన్లు దాఖలు అయ్యాయని మండల ఎన్నికల అధికారిణి, ఎంపీడీఓ ఇఫత్ తెలిపారు. మండలంలోని 38 గ్రామ పంచాయతీలో గాను తొలి రోజు సర్పంచుల పోటీ కోసం 15, మండలంలోని 332 వార్డు సభ్యులగాను 17 గురు వార్డు సభ్యులు నామినేషన్లను దాఖలు చేశారు. ఈ నెల 4, 5న రెండు రోజుల పాటు ముందస్తుగా క్లస్టర్ల వారిగా కేటాయించిన నామినేషన్ కేంద్రాల్లో ఉదయం 10:30 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నామినేషన్ల ప్రక్రియ యథావిధిగా కొనసాగని ఉందని మండల ఎన్నికల అధికారిణి పేర్కొన్నారు.

## జిల్లా మీడియా కోఆర్డినేటర్ గా శరత్ బాబు

**సంగారెడ్డి, డిసెంబర్ 03 (జనం సాక్షి)** వీరశైవ లింగాయత్ సమాజం సంగారెడ్డి జిల్లా మీడియా కోఆర్డినేటర్ గా సంగారెడ్డి పట్టణానికి చెందిన శరత్ బాబును నియమించినట్లు జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే మీడియా గౌరవ అధ్యక్షులుగా సదాశివపేట పట్టణానికి చెందిన ఉల్లిగడ్డల శివకుమార్ ను నియమించడం జరిగిందని తెలిపారు.





## కన్నుల పండుగగా స్వామివారితెప్పోత్సవం



**మల్దకల్ డిసెంబర్3 (జనంసాక్షి)** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో బుధవారం సాయంత్రం స్వామివారి తెప్పోత్సవం కోనేరులో అంగరంగ వైభవంగా జరిగింది.వందలాదిమంది భక్తులు రాగా కోనేరులో హంస వాహనంపై శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుని తెప్పోత్సవాన్ని ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాదరావు,సత్య చంద్రారెడ్డి అర్చకులు మధుసూదనాచారి,రమేష్ చారి,శేషదాసుల వంశస్థులు ధీరేంద్రదాస్,శశాంక, రాఘవేంద్ర దాసు,వాల్మీకి పూజారుల ఆధ్వర్యంలో నిర్వహించారు.అనంతరం శేష వాహనంపై స్వామివారి ఊరేగింపు నిర్వహించారు. పట్వారి అరవిందరావు,అనిల్ సీతారాంరెడ్డి,మధుసూదన్ రెడ్డి,చంద్రశేఖరరావు, పురేందర్,చంద్రశేఖర్ రెడ్డి వెంకటన్న,కొంకతి నరేందర్,మధు,తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచులు నామినేషన్లు పరిశీలన పూర్తి

**మల్దకల్ డిసెంబర్ 3 (జనంసాక్షి)** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలంలో రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్నందంతో బుధవారము సర్పంచ్,వార్డు సభ్యుల నామినేషన్ల పరిశీలన పూర్తయింది.పరిశీలనలో శేషంపల్లి సర్పంచ్ నామినేషన్ రిజెక్ట్ చేయడం జరిగింది. అదేవిధంగా తాటికుంట రెండో వార్డు,మూడో వార్డు,పెద్దొడ్డి ఒకటవ వార్డు,బిజ్వారం ఒకటవ వార్డు నామినేషన్లు తిరస్కరించారు.మిగతా నామినేషన్లు అన్ని ఓకే అయినట్లు అధికారులు తెలిపారు.

## జర్నలిస్టుల ధర్నాలో టీయూడబ్ల్యూజే నాయకులు




**సంగారెడ్డి, డిసెంబర్ 03( జనం సాక్షి)** తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం (టీయుడబ్ల్యూజే – ఐజేయు) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లోని పౌర సమాచార కమిషనర్ కార్యాలయం ఎదుట నిర్వహించిన జర్నలిస్టుల మహా ధర్నాలో సదాశివపేట తాలూకా నుండి పలువురు జర్నలిస్టులు పాల్గొనడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో తాలూకా నుండి ఎండి హాజీ అలీ తాలూకా అధ్యక్షులు, శ్రీధర్ జైన్ జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షులు, మల్లేశం జిల్లా కార్యవర్గ సభ్యులు, ఆంజనేయులు తాలూకా ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ నీలి శ్రీకాంత్ పాత్రికేయులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు

**మెదక్, డిసెంబర్ 3 (జనం సాక్షి ):** జిల్లాలోని కొల్చారం మండలం అప్పాజీపల్లి గ్రామ ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షుడు కన్నెబోయిన ధనరాజ్ నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నుండి బి ఆర్ఎస్ పార్టీలో చేరారు. గ్రామ బి ఆర్ఎస్ పార్టీ నాయకులు చలం యాదగిరి ఆధ్వర్యంలో కాం గ్రెస్ పార్టీకి చెందిన చింతల రాములు, సొసైటీ డైరెక్టర్ పిచ్చకుంట్ల నర్సింలు, తిమ్మక్కపల్లి గోపాల్, చలం మల్లేశం, కన్నెబోయిన నర్సింలు, కన్నెబోయిన షేకులు, చింతల సిద్ధ రాములు, చింతల యాదగిరి, కనిబోయిన బిక్షపతి, పిచ్చకుంట్ల ఆగమయ్య, చింతకింది బిక్షపతి, చింతల భూమయ్య, చింతల బానయ్య, చలం షేకులు, పిచ్చకుంట్ల యాదగిరి, కన్నెబోయిన వేణు, చలం అజయ్, తిమ్మక్కపల్లి దుర్గాప్రసాద్, జోగు రాజశేఖర్ బిఆర్ఎస్ పార్టీలో చేరగా ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి అందరికీ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అప్పాజీ పల్లి గ్రామపంచాయతీపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## రాజగౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**మెదక్, డిసెంబర్ 3 (జనం సాక్షి):** జిల్లాలోని మండల కేంద్రమైన కొల్చారం గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరెంటు రాజా గౌడ్ తల్లి, తాజా మాజీ సర్పంచ్ కరెంటు ఉమాదేవి అత్తమ్మ కరంట్ భాగమ్మ గత రెండు రోజుల క్రితం మృతి చెందిన విషయం తెలుసుకున్న నర్సాపూర్ శాసనసభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి బుధవారం కొల్చారం గ్రామానికి చేరుకుని రాజగౌడ్ కుటుంబాన్ని పరామర్శించారు. అధైర్య పడొద్దని భరోసా కల్పించారు. ఆమె వెంట మండల పార్టీ అధ్యక్షులు గౌరీశంకర్ గుప్తా, మాజీ జడ్పీటీసీ సంతోష్, మాజీ ఎంపీపీ కాశినాథ్, నాయకులు ముత్యం ప్రవీణ్ కుమార్, దుర్గ ప్రసాద్ గౌడ్, ఆశన్న గారి అంజయ్య, నాగరాజు, పాండ్ర వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## కృష్ణ మండలంలో నామినేషన్లు షురూ.. మొదటి రోజు సర్పంచ్ కు 5, వార్డు సభ్యులు 6 నామినేషన్లు

**కృష్ణ, డిసెంబర్ 3 (జనం సాక్షి):** కృష్ణ మండలం పరిధిలోని గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నామినేషన్ ప్రక్రియ బుధవారం ప్రారంభమైంది. మండలంలోని 13 గ్రామ పంచాయతీలకు, 120 వార్డులకు సంబంధించి మొత్తం నాలుగు క్లస్టర్లు ఏర్పాటు చేసి స్వీకరణ ప్రారంభించినట్లు ఎన్నికల అధికారి తెలిపారు. మొదటి రోజే సర్పంచ్ పదవికి ఐదు, వార్డు సభ్యులకు 6మంది నామినేషన్లు దాఖలు అయినట్లు అధికారులు వెల్లడించారు. వివరాలు కున్సి క్లస్టర్ లో సర్పంచ్ పదవికి ఐనాపూర్ గ్రామానికి చెందిన అభ్యర్థి, ముడుమల్ క్లస్టర్ లో మురహరిదొడ్డి గ్రామానికి చెందిన మహిళ అభ్యర్థి, కృష్ణ క్లస్టర్ లో కృష్ణ గ్రామానికి చెందిన అభ్యర్థి, హిందూపూర్ గ్రామానికి చెందిన ఒకరు అభ్యర్థి, కుసుమూర్తి గ్రామానికి చెందిన ఒకరు అభ్యర్థి, మొత్తం సర్పంచ్ పదవికి కు ఐదు, వార్డుకు ఆరు దాఖలయ్యాయి అని తెలిపారు. నామినేషన్ల స్వీకరణకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టారు. ప్రతి గ్రామంలో కాకుండా మూడు, నాలుగు గ్రామాలకు కలిపి ఒక క్లస్టర్ గా, ఏర్పాటు చేశారు. సర్పంచ్, వార్డు సభ్యులు స్థానాలకు పోటీ చేసేవారు. ఆయ క్లస్టర్ తమ నామినేషన్లలో దాఖలు చేశారు. కేంద్రంలో పంచాయతీల వారీగా నామినేషన్ల కోసం కౌంటర్లను ఏర్పాటు చేశారు. ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు నామినేషన్లను స్వీకరించారు.



# శ్రీ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న న్యాయమూర్తి

**మల్దకల్ డిసెంబర్ 3 (జనంసాక్షి)**ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని బుధవారం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ధరావత్ ఉదయ నాయక్ కుటుంబ సమేతంగా సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ నిర్వహకులు ఘనంగా స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు నిర్వహించారు. అనంతరం పట్వారి అరవిందరావు, అర్చకులు స్వామివారి శేష వస్త్రం చిత్రపటాన్ని బహుకరించారు.

# నన్ను గెలిపించండి గ్రామానికి అభివృద్ధి చేసి చూపిస్తా

**- జి విజయలక్ష్మి సర్పంచి అభ్యర్థి**

**- మొదటిసారిగా సర్పంచిగా పోటీ చేస్తున్న గ్రామ ప్రజలందరూ నన్ను దీవించండి.**

**మహమ్మదాబాద్ డిసెంబర్ 3 జనంసాక్షి :**




నన్ను గెలిపించండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తూ ప్రజలందరికీ సేవలు అందిస్తా అంటూ సర్పంచ్ అభ్యర్థి గండిటి విజయలక్ష్మి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ. గ్రామాలలో స్థానిక ఎన్నికల్లో రావడంతో, గ్రామానికి గ్రామ ప్రజలకు సేవ చేదం అనే ఉద్దేశంతో మొదటిసారిగా గండిటి విజయలక్ష్మి అనే నేను సర్పంచి అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుండి పోటీచేయడానికి నామినేషన్ వేశాను,గాధిర్యాల్ గ్రామ ప్రజలు యువకులు వివిధ సంఘాల నాయకులు కలిసి బ్యాట్ గుర్తుకు ఓటేసి సర్పంచి అభ్యర్థి గండిటి విజయలక్ష్మిని గెలిపించాలని ప్రజలను కోరారు.

# కార్మికుని కుటుంబానికి అండగా ఉంటాం

**- మున్సిపల్ చైర్ పర్సన్ పుష్పలత**

**జడ్చర్ల, డిసెంబర్ 3 (జనంసాక్షి):** మున్సిపల్ పారిశుధ్య కార్మికుడు కామాటి కొమ్ము అర్జున్ కుటుంబానికి అండగా ఉంటామని మున్సిపల్ చైర్ పర్సన్ పుష్పలత అన్నారు. మున్సిపాలిటీలో పారిశుధ్య కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న అర్జున్ మంగళవారం మృతి చెందడంతో బుధవారం మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత అర్జున్ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంతక్రియల నిమిత్తం రూ. 10 వేలను మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్జున్ కుటుంబానికి ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కుమ్మరి రాజు, జ్యోతి రెడ్డి, శానిటరీ ఇన్స్ పెక్టర్ నరేష్, నాయకులు నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



# ఊపందుకున్న నామినేషన్ల పర్వం

**వెల్దుర్తి డిసెంబర్ 2 జనం సాక్షి**

మూడో విడత ఎన్నికల్లో భాగంగా వెల్దుర్తి మండలం లో నామినేషన్ల పర్వం ఊపందుకున్నాయి వెల్దుర్తి మండల వ్యాప్తంగా 23 గ్రామ పంచాయతీలు రెండు వందల వార్డులకు గాను ఈరోజు 25 సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయగా 35 మంది సభ్యులు వార్డు మెంబర్లకు గాను నామినేషన్లు దాఖలు చేసినట్లు మండల ఎన్నికల అధికారి ఉమాదేవి తెలిపారు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా మండల పరిషత్ కార్యాలయం ఎదుట భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు ఎటు 100 మీటర్ల వరకు 144 సెక్షన్ అమలు చేసినట్లు ఎస్సై రజు తెలిపారు.





# నామినేషన్ల జాతర షురూ

**- 25 సర్పంచ్ స్థానాలు 31 వార్డు సభ్యులకు నామినేషన్ దాఖలు**

**మక్తల్, డిసెంబర్ 03 (జనంసాక్షి)**

మూడవ విడత సర్పంచ్ ఎన్నికల నిర్వహణలో భాగంగా బుధవారం నుంచి నామినేషన్ల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అందులో భాగంగా బుధవారం మక్తల్ మండలంలో 39 సర్పంచ్ స్థానాలకు గాను 25 మంది అభ్యర్థులు, 340 వార్డులకు గాను 31 మంది అభ్యర్థులు ఎన్నికల అధికారులకు నామినేషన్లు సమర్పించారని ఎంపీడీవో రమేష్ తెలిపారు.



# సర్పంచ్ గా ఆశీర్వదించండి... ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి చేస్తా

**పైతర బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రవితేజ రెడ్డి**

**మెదక్, డిసెంబర్ 3 (జనం సాక్షి ):**

సర్పంచ్ గా ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని... పైతర గ్రామాన్ని ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి చేస్తానని బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి యాబన్న గారి రవితేజ రెడ్డి అన్నారు. మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్న కొల్చారం మండలంలో బుధవారం గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులతో కలిసి వచ్చి తొలి సెట్ నామినేషన్ దాఖలు చేశారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ లు భాను ప్రకాష్ రెడ్డి, మురళి గౌడ్, మాజీ ఎంపిటిసి చంద్రశేఖర్ రెడ్డి, కిష్టారెడ్డి, సుధాకర్, షాదుల్లా, బోయిని అంజనేయులు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన డాక్టర్ వెంకటేశ్వర్లుకు ఘనంగా సన్మానం



**గద్వాల నడిగడ్డ, డిసెంబర్ 3 (జనం సాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు,అతని సతీమణిని ఘనంగా సన్మానించారు. పశు సంవర్ధక శాఖ కార్యాలయంలో బుధవారము పదవి విరమణ పొందిన వెంకటేశ్వర్లు లను ఉద్దేశించి వక్తలు మాట్లాడుతూ మూడున్నర శతాబ్ద కాలంలో పశుసంవర్ధక శాఖలో పనిచేస్తూ రైతులు,అధికారుల సిబ్బంది మన్ననలను పొందుతూ సేవే పరమార్ధంగా పనిచేస్తూ తనదైన శైలిలో అధికారుల మెప్పుపొదుతూ కుటుంబానికి, ఉద్యోగానికి న్యాయం చేస్తూ ఎంతోమంది మనసులను చురగొన్న వెంకటేశ్వర్లు పదవి విరమణ జన్మదిన సందర్భంగా కొంతమంది సిబ్బంది తమకు ఎంతో మేలు చేశారని ఆవేశపూరితంగా మాట్లాడుతూ తమ జీవితాలను మలుపు తిప్పిన ఘనత ఆయనదని ఈ సందర్భంగా వారు అన్నారు. ప్రభుత్వ ఉద్యోగం అనేది ఎన్ని సంవత్సరాలు చేసినా ఎప్పుడో ఒకసారి పదవి విరమణ పొందాల్సిందేనని వారి ఉద్దేశించి వక్తలు సందర్భంగా అన్నారు. పదవీ విరమణ పొందిన తర్వాత ఆయురారోగ్యాలతో తమ శేష జీవితాన్ని గడపాలని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ శివానంద స్వామి, రిటైర్డ్ జాయింట్ డైరెక్టర్ అంజిలప్ప, అడిషనల్ డైరెక్టర్స్ డాక్టర్ యు.ఆర్.రమేష్, డాక్టర్ వెంకట్ నారాయణ, డాక్టర్ శ్రీనివాసులు లతో పాటు జిల్లాలోని ఆయా మండల కేంద్రాల్లో పని చేసే పశుసంవర్ధక శాఖ మండల డాక్టర్లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వసతిగృహంను ఆకస్మిక తనిఖీచేసిన న్యాయమూర్తి




**గద్వాల నడిగడ్డ,డిసెంబర్ 3 (జనం సాక్షి)**

గిరిజన వసతి గృహంలో తనిఖీ సందర్భంగా వంటగది, వంట సరుకుల నాణ్యత, నిల్వ విధానం, వంట పరిశుభ్రతను న్యాయమూర్తి టి.లక్ష్మి సమగ్రంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో సమావేశమై వారి ఆరోగ్య పరిస్థితి,ఆహార నాణ్యత, రోజువారీ సమస్యలు, చదువు, వసతి గృహంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులు వంటి అంశాలను వివరంగా అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలోని భౌతిక సదుపాయాలను పరిశీలించగా,తాగునీటి కోసం ఆర్‌ఓ ఫిల్టర్ లేకపోవడం వల్ల విద్యార్థులు తాగుతున్న నీటి నాణ్యతపై సందేహాలు ఉత్పన్నమయ్యాయి. భవనం మొత్తంగా శిథిలావస్థలో ఉండడం, కొంత భాగం జారిపడే స్థితిలో ఉండడం విద్యార్థుల ప్రాణాపాయ భద్రతకు ముప్పుగా ఉందని గుర్తించారు. బాత్రూములు శుభ్రంగా లేకపోవడం,నీరు నిల్వ ఉండడం,సరైన శానిటేషన్ సదుపాయాలు లేమి, అలాగే రూముల పైకప్పులు పెచ్చులూడిపోవడం వంటి సమస్యలు స్పష్టంగా దర్శనమిచ్చాయి. దీంతో పాటు విద్యార్థులు నిద్రించే గదుల్లో వెలుతురు,గాలి ప్రసరణ, పడకల పరిస్థితులు కూడా సరైన స్థాయిలో లేవని గుర్తించారు. వసతి గృహ నిర్వాహణపై పరిశీలనలు చేశారు. తనిఖీ సందర్భంగా న్యాయమూర్తి లోపాలపై సంబంధిత సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్, హాస్టల్ వార్డెన్, అలాగే ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ ను పిలిపించి,ఆహార నాణ్యత,శుద్ధి ప్రమాణాలు, భవనం భద్రతపై ఎందుకు నిర్లక్ష్యం జరిగిందో వివరాలు కోరారు.

గుర్తించిన లోపాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల సురక్షిత వాతావరణం, ఆరోగ్యకరమైన ఆహారం అందేందుకు తగిన ఏర్పాట్లు వెంటనే చేయాలని అధికారులకు స్పష్టం చేశారు.ఈ తనిఖీ వివరాలను,గుర్తించిన సమస్యలను,బాధ్యుల వివరాలను, సూచించిన సరిదిద్దు చర్యలను ఒక సమగ్ర నివేదిక రూపంలో తయారు చేసి సంబంధిత ఉన్నతాధికారులకు సమర్పించేందుకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చర్యలు ప్రారంభించింది.ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ వి. రాజేందర్, బి. శ్రీనివాసులు, డి.లక్ష్మణ స్వామి పాల్గొన్నారు.

# దివ్యాంగుల సాధికారతే లక్ష్యంగా ముందుకు..

అభివృద్ధి కోసం పనిచేస్తున్నామని ఆమె తెలిపారు. జిల్లాలో దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోసం ఇక నుంచి ప్రతినెలా చివరి శనివారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్ లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు ప్రజావాణి తరహాలో దివ్యాంగుల సమస్యలపై వినతులు స్వీకరించడం జరుగుతుందని, దివ్యాంగులు కలెక్టరేట్ కు వచ్చి తమ సమస్యలు తెలిపితే అక్కడే ఉన్న సంబంధిత అధికారులు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని కలెక్టర్ భరోసా ఇచ్చారు. చేయాల్సిన పనులు ఇంకా చాలా ఉన్నాయని, ప్రతీ శాఖలో ఉండే పథకాల గురించి వివరిస్తామని చెప్పారు. దివ్యాంగులు తమకు ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దివ్యాంగుల కోసం కొన్ని ప్రత్యేక పథకాలు ఉన్నాయని, కానీ వాటి గురించి అవగాహన లేకపోవడం వల్ల దివ్యాంగులు దరఖాస్తు చేసుకోవడం లేదని అన్నారు. ప్రస్తుతం ఇస్తున్న యూడీఐడీ కార్డులకు గాను జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో దివ్యాంగుల కోసం ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోసం ఈ రోజు నుంచి అందరం ప్రతిజ్ఞ తీసుకోవాలన్నారు. దివ్యాంగులు దివ్యాంగుల స్వయం సహాయ సంఘాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల వడ్డీలేని ఋణాలు వస్తాయనీ వాటిని వినియోగించుకొని ఆర్థిక స్థిరత్వం సాధించాలని దివ్యాంగులకు సూచించారు. జిల్లాలో దివ్యాంగుల విద్య, ఆరోగ్యం, ఉపాధి, సామాజిక భద్రత రంగాల్లో వారికి సేవలు అందించేందుకు మరింత అంకితభావంతో పనిచేయడానికి కట్టుబడి ఉన్నామని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తెలియజేసిన పలు డిమాండ్లపై కలెక్టర్ స్పందించి ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.జిల్లాకేంద్రం లో నిర్వహించిన క్రీడా పోటీల్లో జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వచ్చి పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన దివ్యాంగ క్రీడాకారులకు అందరికీ కలెక్టర్, అదనపు కలెక్టర్ చేతుల మీద మెడల్స్, బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్, డి ఆర్ డి ఏ మొగులప్ప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అరుంధతి, సిడిపిఓ జయ, డి ఆర్ డి ఏ, డిపిఎం, ఏ పి డి లు, ఎఫ్ ఆర్ వో సాయి, డీసీపీఓ కరిష్మా, టి డబ్ల్యు ఓ సిబ్బంది భారతి, దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నగేష్ గౌడ్, నాయకులు అజీజ్ ఖాన్, కాశప్ప, రాధా, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

## 30 పంచాయితీలో 86 మంది అభ్యర్థులు పోటీ

- మండల వ్యాప్తంగా 12 వార్డు మెంబర్లు ఏకగ్రీవం




**సదాశివపేట డిసెంబర్ 3(జనం సాక్షి)**

సదాశివాపేట మండల పరిధిలోని 30 గ్రామపంచాయతీల్లో సర్పంచ్ అభ్యర్థులు గా 86 మంది పోటీ చేయనున్నారు.మెలిగిరి పేట గ్రామంలో ప్రత్యేక రాజకీయ వాతావరణం నెలకొంది. సర్పంచ్ పదవికి ఇద్దరు అభ్యర్థులు నామినేషన్ వేసినప్పటికీ, చివరి రోజు బుధవారం అభ్యర్థి నాగిరెడ్డి తన నామినేషన్ ఉపసంహరించుకోవడంతో, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షాబుద్దీన్ ఏకగ్రీవ సర్పంచ్‌గా ఎన్నిక అయ్యారు.ఇక గ్రామ వార్డుల ఎన్నికల్లో కూడా పోటీ ఆసక్తికరంగా సాగింది. మండలంలోని 30 గ్రామాల్లోని 272 వార్డు స్థానాలకు మొత్తం 629 మంది అభ్యర్థులు పోటీ చేశారు. ఇందులో 12 మంది అభ్యర్థులు ఏకగ్రీవం కావడం విశేషం.

**ఏకగ్రీవంగా గెలిచిన వార్డు సభ్యులు..**

అంకెనపల్లి 1వ వార్డు: నాగమణి, బొబ్బిలిగామ 1వ వార్డు చంద్రశేఖర్, 2వ వార్డు గొల్ల విజేందర్,3వ వార్డు మమత, 4వ వార్డు భారతమ్మ, 7వ వార్డు కిరణ్ కుమార్, మాచిరెడ్డిపల్లి పంచాయతీలో 7వ వార్డు బేగరి కిష్టమ్మ, 9వ వార్డు పట్నం లక్ష్మయ్య 12వ వార్డు గుడికాడి మల్లేశం, ముబారక్ పూర్ 'బి' పంచాయతీలో 3వ వార్డు శ్రీశైలం,6వ వార్డు మోహన్, నాగులపల్లి పంచాయతీలో 7వ వార్డు పందుగల జగదీశ్వర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# చలిలో ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు-దోమతెరలు అందించాలి

**- బాలల హక్కుల ప్రజా వేదిక**

**హుస్నాబాద్ డిసెంబర్ 3 జనం సాక్షి**

:హుస్నాబాద్ పట్టణంలో బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షుడు, రాష్ట్ర గవర్నర్ చేత అందుకున్న సిల్వర్ గోల్డ్ అవార్డు గ్రహీత వలస సుభాష్ చంద్రబోస్ విలేకరులకు పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా చలి తీవ్రంగా ఉండటంతో ప్రభుత్వ హాస్టళ్లలో ఉండే విద్యార్థులకు దుప్పట్లు, దోమతెరలు అందించి, ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎక్కడైనా బాల కార్మికులను గమనించినట్లయితే 1098 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని వలస సుభాష్ పిలుపునిచ్చారు.

## అయ్యప్ప మహా పడి పూజలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**సంగారెడ్డి టౌన్ డిసెంబర్ 03 జనం సాక్షి**

అయ్యప్ప మహా పడి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సంగారెడ్డి బుధవారం పట్టణంలో నీ స్థానిక ఐబీ పక్కన సాగర్ రవి, నిర్వహించిన అయ్యప్ప మహా పడి కార్యక్రమానికి హాజరైన ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంప్రదాయ మంత్రోచ్చారణల మధ్య ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, సౌహార్దాన్ని



పెంపొందిస్తాయని చెప్పారు.. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## భవిత సెంటర్లో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

**చేర్యాల (జనంసాక్షి) డిసెంబర్ 03 :** స్థానిక చేరియల్ మండలంలోని మండల వనరుల కేంద్రంలోని, భవిత సెంటర్లో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు విభిన్న రకాల



ఆట,పాటల పోటీలు నిర్వహించి, పోటీల్లో గెలిచినటువంటి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బి.నరేందర్ వీర మల్లయ్య,బి. మనోహర్, యాదగిరి, సురేందర్ న్యాయవాదులు, జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి రంగనాథ స్వామి,ఐ ఈ ఆర్ పి.స్వప్న ,ఎంఐఎస్ కోఆర్డినేటర్ పద్మ , ఫిజియోథెరపిస్టు ప్రియాంక తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## తగ్గేదేలే...!

పెద్ద ఎత్తున తరలివచ్చారు. అనంతరం కొడిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పోల నవీన్ కుమార్, నామినేషన్ వేశారు.ధర్మసాగర్ నుండి బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి తొడుపునూరి శివారెడ్డి, నాగ్సన్ పల్లి నుండి అల్లెపేట పద్మ, సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా కొడిపల్లికి బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పోల నవీన్, మాట్లాడుతూ అత్యధికంగా బీసీలకు రిజర్వేషన్ రావడం సంతోషకరమంటూ హర్షం వ్యక్తం చేశారు. అటు కాంగ్రెస్ పార్టీ తరపున కూడా నామినేషన్లు వేసేందుకు అభ్యర్థులు సిద్ధమయ్యారు. ఏదేమైనా నామినేషన్ల వేడి వాడి వేడిగా కొనసాగుతోంది. సాయంకాలం 5 గంటల వరకు అభ్యర్థులను లోపలికి ఎంట్రీ చేసి ఐదు తర్వాత నామినేషన్ల ప్రక్రియ ముగించారు.

## ముఖ్యమంత్రిలో ప్రతిపక్ష నేతల అరెస్టు

శంకుస్థాపనలు చేయడమే కాకుండా వాటిని పూర్తి చేయాలన్నారు. అరెస్ట్ అయిన వారిలో బిఆర్ఎస్ అధికార ప్రతినిధి మల్లికార్జున్ రెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు, బిజెపి నియోజకవర్గ అధ్యక్షులు బత్తుల శంకర్ బాబు, బిజెపి మండల అధ్యక్షులు, బిజెపి నాయకులు, ఏబీవీపీ నాయకులు ఉన్నారు.

## సర్పంచ్కు 8, వార్డు సభ్యులకు 19 నామినేషన్లు

- ఎంపీడీవో రఫీక్ ఉన్నిసా

**మెదక్, డిసెంబర్ 3 (జనం సాక్షి):**

కొల్చారం మండల వ్యాప్తంగా ఈరోజు తొలిరోజు బుధవారం సర్పంచులకు (8) నామినేషన్ వేయగా, వార్డు మెంబర్లు సభ్యులు (19) నామినేషన్లు వేసినట్లు ఎంపీడీవో రఫీక్ ఉన్నిసా తెలిపారు. ఈనెల 5వ తేదీ శుక్రవారం సాయంత్రం ఐదు గంటల వరకు నామినేషన్లు వేయడానికి గడువు ఉందని తెలిపారు.

